APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | మంగళవారం | 27 జనవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 142 | పేజీలు : 12 | వెల : 5/-



మేడారాన్ని సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు

2లో



శుభాంశు శుక్లాకు అశోకచక్ర!

2లో



# స్పీకర్.. ధృతరాష్ట్రుడి అవతారం

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి
- బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు
- కార్యకర్తలకు బీఆర్ఎస్ ఉపనేత కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే

మిగతా 2వ పేజీలో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

- బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు

2లో







# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**

దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో

మిగతా 2వ పేజీలో...





## అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో పరేడ్

2లో





## హుస్నాబాద్ టూ మేడారం!

- బస్సులు ప్రారంభించిన మంత్రి పొన్నం

2లో

# తెలంగాణ రైజింగ్‌తో పెరిగిన స్టేట్ ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ. 251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకురూ. 1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా

మిగతా 2వ పేజీలో...



## లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం

- హాజరైన మంత్రులు, ప్రముఖులు

2లో



## కర్రెగుట్టల్లో మందుపాతరలు

- పేలిన ఐఈడీ బాంబులు
- పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు
- ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పుర్‌కు తరలింపు

2లో



## చైనా మాంజాకు మరొకరు బలి

- బాలిక మెడకు చుట్టుకుని ప్రమాదం
- కూకట్‌పల్లిలో చోటుచేసుకున్న ఘటన
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

2లో

# స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో

మిగతా 2వ పేజీలో...

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బిజెపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో రామ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్‌గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను

మిగతా 2వ పేజీలో...

APTEL 2009/31957
నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
మంగళవారం
27 జనవరి 2026

# శుభాంశు శుక్లాకు అశోకచక్ర ప్రదానం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సియమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్‌లో 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సందర్శించిన తొలి భారతీయుడిగావ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రికార్డుకెక్కారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

## హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నం



**సిద్దిపేట- నీలగిరివార్త :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు.

# చైనా మాంజాకు మరొకరు బలి

## బాలిక మెడకు చుట్టుకుని ప్రమాదం.. కూకట్‌పల్లిలో చోటుచేసుకున్న ఘటన



**హైదరాబాద్- నీలగిరివార్త :** కూకట్‌పల్లిలో నిషేధిత చైనా మాంజా ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. సంగారెడ్డి జిల్లా కాజీపల్లికి చెందిన తండ్రి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి బైక్‌పై కూకట్‌పల్లికి వస్తుండగా, వివేకానందనగర్ జాతీయ రహదారి వద్ద గాలిపటం చైనా మాంజా ఐదేళ్ల చిన్నారి నిష్విక ఆదిత్య మెడకు బలంగా చుట్టుకుంది. ఒక్కసారిగా చిన్నారి కేకలు వేయడంతో తండ్రి బైక్ ఆపి చూసేసరికి, మాంజా కోసుకుపోవడంతో మెడ భాగం నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కళ్ల ముందే కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిషేధం ఉన్నప్పటికీ చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇలాంటి ప్రమాదకర దారాలను వాడటం వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

## పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు



**ములుగు- నీలగిరివార్త:** తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలి 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లు భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో జవాన్లు గాయపడ్డారు. వారిని ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పుర్‌కు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్‌జీ, మరొకరు కోబ్రా బెటాలియన్‌కు చెందినవారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హైఅలర్ట్ ప్రకటించి కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే.

# అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

## ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో పరేడ్

**అమరావతి- నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వీకరించారు.

# లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం

## హాజరైన మంత్రులు, ప్రముఖులు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. ఎట్ హోం సందర్భంగా రాజ్‌భవన్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



# మేడారాన్ని సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు

- గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన
- కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క

**ములుగు- నీలగిరివార్త:** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన 'హాకా' నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ?న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దెల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క?సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# స్పీకర్.. ధృతరాష్ట్రుడి అవతారం

మొదటిపేజీ తరువాయి..




ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు

మొదటిపేజీ తరువాయి..




తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణ. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# తెలంగాణ రైజింగ్‌తో పెరిగిన స్టేట్ ఇమేజ్

మొదటిపేజీ తరువాయి..



చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు.

# మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త:** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ కు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ కేసులో సిట్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావును విచారించిన సంగతి తెలిసిందే.

# స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర లేని బిజెపి

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు.



# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

మొదటిపేజీ తరువాయి..

అవమానించా రని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
మంగళవారం
27.01.2026

## ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 26 :**




77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజెద్, చంద్ పాషా, మహ్మద్ మజార్, సజీద్, ముజీబ్ ఖాన్,అబ్దుల్లా ఉస్మాన్, షేక్ ఫయాజ్, మోయిన్, నెహాల్, మొహ్సిన్, మొయిన్ మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యురాలుగా అవార్డు అందుకున్న జెసి క్రాంతి

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 26 :**

నియోజకవర్గ పరిధిలోని సిర్గాపూర్ మండల పశువైద్యం అధికారి జెసి క్రాంతి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్నారు సోమవారం నాడు గణతంత్ర దినోత్సవం రోజు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ సెట్కార్. మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. సందర్భంగా జె సి క్రాంతి మాట్లాడుతూ తమ వీధులను సక్రమంగా నిర్వహిస్తూ మూగజీవులకు ఎల్లవేళలా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగిందని పశు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా. వారికి జిల్లా అధికారులతో పాటు తోటి వైద్యులు గోపాలమిత్రులు సిబ్బంది మండల రైతులు ఆమెకు అభినందనలు తెలిపారు.



## విజేత హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 26:**

నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం రహేమాన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి ప్రతిభ చూపిన విద్యార్థిని రుబీన సర్వర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆమెకు రూ.10,000 నగదు బహుమతిని అందజేసి శాలువతో సన్మానించారు..విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్‌లు, కళాత్మక నృత్యాలు చూసి ప్రేక్షకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.




## 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎల్కతుర్తి మండల బీజేపీ

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 26:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షత వహించారు అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గుర్తు చేసే మహత్తర దినమని పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో ఆ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి హక్కులు కల్పించిన రాజ్యాంగానికి అంబేద్కర్ కృషి అమూల్యమని ఆయన కొనియాడారు కుల మత భేదాలకు అతీతంగా “నా దేశం నా బాధ్యత” అనే భావనతో ప్రతి ఒక్కరూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఇతర వెనుకబడిన తరగతుల మోర్చా కార్యదర్శి ఎర్రగొల్లా శ్రీనివాస్ యాదవ్ మండల సీనియర్ నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు యువజన మోర్చా నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




# వేములవాడ రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ

# పనులు వేగవంతం

**- 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే పూర్తైన సైడ్ డ్రైనేజీ నిర్మాణం**

**- 10 కోట్లతో మూలవాగులో,గుడి చెరువులో మురికి నీరు నిల్వ ఉండకుండా పైప్ లైన్ తో పత్యేక చర్యలు**

**- పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎన్నో దశాబ్దాలుగా ఉన్న ప్రధాన సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. గత 50 ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.47 కోట్ల నిధులు కేటాయించగా, పనులు వేగంగా పూర్తి దిశగా సాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా ఆలయానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే దాదాపు పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తికావడంతో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురికి సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.గుడి చెరువులోని మూలవాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు రూ.10 కోట్లతో పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పైపు లైన్ పూర్తయితే ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు చెరువు పవిత్రత కూడా కాపాడబడనుంది







## చంద్రగిరి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ముత్త సంజన మహేష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ముత్త సంజన మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ చారిత్రాత్మక రోజును స్మరించుకుంటూ, రాజ్యాంగ రూపకర్తలకు నివాళులర్పించారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పిలుపునిచ్చారు.అలాగే ఈ సందర్భంగా నిర్వహించిన సర్పంచ్ కప్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈర్నాల రాజు వార్డు సభ్యులు పూసాల సంతోష్ మరియా, బూర శంకరవ్వ, ముద్దంగుల అంజయ్య, ఎడెల్లి లక్ష్మి, ఎడెల్లి సుదర్శన్,షేక్ ఇబ్రహీం పార్టీ నాయకులు ముత్త మహేష్, సందెల సత్తయ్య, రుద్రవేణి నాగరాజు,భాస్కర్ రావు,సందెల మిరియా,బొమ్మేళ కిషన్,అశోక్, బూర శేఖర్, అనిల్, అరుణ్, అజయ్ మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు,యువకులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.








## వేములవాడలో శివ దీక్ష స్వాములకు అన్నదానం భక్తిశ్రద్ధలతో కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్‌లో ఉన్న శివ దీక్షా సత్రంలో సోమవారం శివ దీక్ష స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు ఆది కార్తీక్ మరియు స్థానిక బిజెపి నాయకులు రేగుల రేణుక, వారి కుమారుడు రేగుల శ్రీకాంత్ సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్నదానంలో పాల్గొన్న శివ స్వాములు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, అన్నదాతలకు తమ ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, శివ దీక్ష స్వాములకు అన్నదానం చేయడం మహాపుణ్యకార్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో భక్తి, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం దాతలు శివ స్వాములకు భిక్ష పెట్టగా, భక్తిమయ వాతావరణంలో కార్యక్రమం ముగిసింది.









## అక్రిడిటేషన్ జివో సవరణ

**- సవరణ జీవో నెంబర్ 103 జారీ**

**హైదరాబాద్,జనవరి26 నీలగిరి వార్త**

ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో లో ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

సిఐటియు కుతుబుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా. హమాలి ఆటో. భవన నిర్మాణ. సెంట్రింగ్. కార్మిక సంఘాల అడ్డాల దగ్గర పతాకావిష్కరణలు నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్.కీలుకాని లక్ష్మణ్ ఈ సందర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 సంవత్సరాలు గడిచి 77 వ సంవత్సరంలోకి రావడం జరిగింది పాలకులు మాత్రం రాజ్యాంగాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా కాకుండా తమ రాజకీయ ప్రయోజనాలకు. అనుకూలంగా రాజ్యాంగంలో మార్పులు చేర్పులు చేసి. రూపు రేఖలు మారుస్తున్నారని రాజ్యాంగాన్ని తయారు చేయటానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది రాజ్యాఒగం అనేది ప్రతి దేశంలో అత్యున్నత చట్టం దీని ద్వారానే అన్ని వ్యవస్థలు ఏర్పడతాయి అధికారాలు సక్రమి స్తాయి ప్రజలకు సైతం ప్రాథమిక హక్కులు అందరికీ విద్య ఆరోగ్యంతో. పాటు ఉపాధి అవకాశాలు వంటి అంశాలు రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. సహజ వనరులు ప్రజలందరికీ చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించింది, ఇలాంటి అంశాలు మొత్తం పాలకులు గాలికి వదిలేసి. రాజ్యాంగం ప్రకారం కాకుండా కార్పొరేట్ కనుసన్నల్లో ప్రభుత్వాలు నడుస్తున్నాయని వాళ్లక అనుకూలంగా చట్టాలను తయారు చేయించుకుంటున్నారని దాంట్లో భాగమే 29 కార్మిక



చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లు గా తీసుకురావడం జరిగిందని అన్నారు భారత రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం మండల నాయకులు పసుల అంజయ్య. కే శీను. మధు. బాబురావు. జహీర్. కరుణాకర్ తిమ్మప్ప ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజంగాన్ని రక్షించాలి :నవోదయ సిద్దు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 26 :**





భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు అన్నారు. భారతదేశం పూర్తి స్థాయి గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు జనవరి 26 అని ఆయన గుర్తు చేశారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించబడిందని తెలిపారు. ఈ రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన పెరుగుతుందన్నారు.గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదని, రాజ్యాంగ విలువలను గౌరవించే రోజు అని నవోదయ సిద్దు పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ నిర్మాణానికి ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని సూచించారు.ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని, అప్పుడే నిజమైన గణతంత్ర రాజ్యంగా దేశం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. యువత రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

77వ,గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ,అబ్దుల్లాపూర్ మెట్ మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైతన్య పురి పోలీసు స్టేషను ఆవరణలో ఇన్స్పెక్టర్ సైదులు, జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐలు ,సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**



77వ,గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ,అబ్దుల్లాపూర్ మెట్ మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.హయత్ నగర్ పోలీసు స్టేషను ఆవరణలో ఇన్స్పెక్టర్ పల్సం నాగరాజు గౌడ్, జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐలు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవకై ప్రజాప్రభుత్వం నూతన తాసిల్దార్ కార్యాలయం నిర్మాణానికి మంజూరు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండల తాసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ. 3 కోట్ల 25 లక్షలు మంజూరు చేయబడింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన విభాగం అనుమతులతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండలంలో ప్రజాపాలన ప్రజాసంక్షేమానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యున్నత ప్రమాణాలతో నూతన తాసిల్దార్ కార్యాలయ భవనం నిర్మించబడుతోంది ఈ భవనం ద్వారా ప్రజలకు సులభంగా ప్రభుత్వ సేవలు అందించడమే కాకుండా అన్ని విభాగాల అధికారులకు విధులు నిర్వహించడానికి సౌకర్యం కల్పించబడుతుంది భవన నిర్మాణం ఎల్కతుర్తి మండల అభివృద్ధికి ముఖ్యమైన దశగా ఉంది హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ప్రజా సంక్షేమం లక్ష్యంతో ఈ భవన నిర్మాణం జరుగుతోంది ఈ భవన నిర్మాణానికి కృషిచేసిన పొన్నం ప్రభాకర్ కు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్ ఆధ్వర్యంలో మాటూరి ప్రమోద్ పంగ బన్నీ శనిగరం అభిషేక్ అంబాల బబ్బులు దోమ అరవింద్ తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సాయి బృందావన్ కాలనీలో గణ తంత్ర దినోత్సవ వేడుకలు, దేశభక్తి వెల్లువ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి పరిధిలోని సాయి బృందావన్ కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కనీవినీ ఎరుగని ఉత్సాహంతో జరిగింది. ప్రణయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం కాలనీలో దేశభక్తి జ్వాలను రగిల్చింది.జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతం ఆలపించగా, దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. కాలనీవాసులు శ్రీనివాస్, రవి, శ్రీరాములు, చందేశ్వర్ యాదవ్, నరసింహ, డానియల్, సంపత్, అభిషేక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యువత, పెద్దలు, చిన్నారుల ఉత్సాహభరిత పాల్గొనడం ఈ వేడుకకు మరింత వన్నె తెచ్చింది.ఈ సందర్భంగా ప్రణయ్ ముదిరాజ్ మాట్లాడుతూడ రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని, ఐక్యతే భారతదేశ బలం అని పేర్కొన్నారు. సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.సాయి బృందావన్ కాలనీలో నిర్వహించిన ఈ గణతంత్ర వేడుకలు ఆదర్శంగా నిలిచాయని స్థానికులు అభిప్రాయపడ్డారు



# బృందావన్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా పారంద మహేష్

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిదిలోని బృందావన్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ కి సోమవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో పారంద మహేష్, సమీప అభ్యర్థి ఎర్ర మహేందర్ పై 24 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా పారంద మహేష్ సోమవారం ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు పారంద మహేష్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమ అభివృద్ధి కోసం ఆహర్నిశలు పని చేస్తానని తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పదవ తరగతి విద్యార్థులకు గొప్ప అవకాశం కల్పించిన

## - శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామాలలో పట్టణాలలో అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన అత్యంత ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు 10వ తరగతిలో బాగా చదివి మంచి మార్కులు సాధిస్తే శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి గొప్ప అవకాశాన్ని పొందే అవకాశం ఇచ్చారు బాగా చదివిన తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతివంతమైన విద్యార్థులను గుర్తించి వారికి చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించి వారి లక్ష్యాలను సాధించే దిశగా మార్గ నిర్దేశం చేసి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుందని పేర్కొన్నారు బాగా చదివిన పదవ తరగతి స్టేట్ తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిన వారికి ఐదు లక్షల నగాదు బహుమానాన్ని ఇవ్వడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లు ముందుకు వచ్చారు మొదటి బహుమతి కాకుండా రెండవ బహుమతిగా మూడు లక్షలు ప్రతి జిల్లా టాపర్ కు రెండు లక్షలు అదేవిధంగా 119 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గ లక్షలు బహుమానం దానితోపాటు 612 మండలాలలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థి విద్యార్థులకు పదివేల నగదు బహుమానాన్ని అందించేందుకు మంచి సువర్ణ అవకాశాన్ని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు ముందుకొచ్చి విద్యార్థులకు అండగా నిలవడం శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ పేరుతో విద్యార్థులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ హెడ్ ఆఫీస్ జిఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# అమ్మ సేవా ట్రస్ట్ వారు బహుమతుల ప్రదానోత్సవం

**ఎల్బీ నగర్ నీలగిరి వార్త:**

ఎల్బీనగర్ లోని బహదూర్ గూడ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం బహుమతులు అమ్మ సేవా ట్రస్ట్ వారు అందజేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, మిఠాయిలు అందజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ సేవా ట్రస్ట్ చైర్మన్ గంగాదేవి సత్యవతి, రత్న కుమారి ,పుష్పవతి ,సాత్విక్ ,సిద్దు, నగేష్ ,స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేందర్ గౌడ్ లు పాల్గొన్నారు ఈ కార్యక్రమం నిర్వాహనకు ఆర్థిక సాయం అందజేసిన అమరేందర్ రెడ్డి కి ట్రస్ట్ వారు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉత్తమ సేవలకు ప్రశంశ పత్రాలు

## - వేములవాడ రూరల్ పోలీస్ ల పని తీరు భేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పోలీస్ ల ఉత్తమ పనితీరు కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మహేష్ బి గితే మరియు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ప్రశంషా పత్రాలు అందించారు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ లు రాజశేఖర్, తిరుపతి, వెంకటేష్ ల ఉత్తమ పని తీరుకు ప్రశంషా పత్రాలు అందుకున్నారు వీరిని ప్రముఖులు ప్రజలు అభినందనలు తెలిపారు.



# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ సంఘం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ప్యాలాల రాములు మరియు పట్టణ అధ్యక్షులు కోర్న నారాయణ సంయుక్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ముదిరాజ్ బిడ్డలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మరియు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# ఘనంగా రిపబ్లిక్ డే సంబరాలు సంబరాలు

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 26/01/2026**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ దీూవీ డిగ్రీ కాలేజీలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు నాగరాజు, రమేష్ గౌడ్, మల్లికార్జున్, విజయ్ గౌడ్, రాజు, శ్రీకాంత్ ఫరుక్ నగర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ సామాజిక కార్యకర్త నీల రవీందర్,మలిపెద్ది శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు పరిగి రోడ్డు న్యూ సిటీ కాలనీ పోచమ్మ గుడి ఎదురుగా శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎల్కుర్తి నారాయణ , సురేష్,శ్రీనివాస్ కాలనీవాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మొయినాబాద్ మరియు చిన్న మంగళారం స్కూళ్లలో ఫర్నిచర్ కుర్చీలు దాతల సహకారంతో అందజేత

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

26/01/2026




మొయినాబాద్ ప్రాథమిక పాఠశాలలో గతంలో ఇచ్చిన వాగ్దానం మేరకు షాద్నగర్ ప్రముఖ వ్యాపారవేత్త గాజ వాడ నరసింహులు స్కూల్ అవసరమైన ఫర్నిచర్ మరియు చిన్న మంగళారంలో ఫరూక్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ మరియు గా జవాడ నరసిం హులు ప్రముఖ వ్యాపారవేత్త షాద్నగర్ గతంలో ఇచ్చిన వాగ్దానం మేరకు గణతంత్ర దినోత్సవం రోజు స్కూల్లో కుర్చీలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్, సామాజిక కార్యకర్త నీల రవీందర్, మొయినాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యదర్శి కోశా కారి మండల సభ్యులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త.

హఫీజ్ పేట డివిజన్ లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగుల పంపిణీ చేసిన పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ హఫీజ్ పేట డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హఫీజ్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం వంటి పవిత్రమైన రోజున విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన గౌతమ్ గౌడ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. సేవా దృక్పథంతో విద్యార్థుల చదువుకు తమవంతు సాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ



కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తమ పిలుపును మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






మియాపూర్ నీలగిరి వార్త

77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలు, కాలనీల్లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా అట్టేపల్లి రామప్రభు హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, విద్యార్థులకు సందేశం అందించారు. జడ్.పి.హెచ్.ఎస్ మియాపూర్ స్కూల్ మక్త మహబూబ్పేట్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం ఎంపీపీ స్టాలిన్ స్కూల్ కార్యక్రమంలో పాల్గొని అక్కడ జరిగే కార్యక్రమాలకు మైక్ సెట్ అవసరం ఉందని తెలుసుకొని ఒక మైక్ సెట్ ను అందజేయడం జరిగింది. ప్రగతిఎన్క్లేవ్ అధ్యక్షులైన అట్టేపల్లి రామప్రభు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. బాలాజీ నగర్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం, లేక్ వ్యూ విల్లాస్లో నిర్వహించిన వివిధ పోటీలకు అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది. మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడో బహుమతితో పాటు పాల్గొన్నవారందరికి పార్టిసిపేషన్ బహుమతులు అందజేయడం 117 అడుగుల జెండాతో దేశభక్తి ఊరేగింపు ఉదయం 8 గంటలకు ఆర్బిఆర్ కాంప్లెక్స్ నుంచి ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్ వరకు 117 అడుగుల జాతీయ జెండాతో భారీ కాలినడక ఊరేగింపు పిల్లలు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటుతూ ప్రధాన ఆకర్షణ గా నిలిచింది. చిన్నారులు భారతమాత, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, చాచా నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించే మహత్తర గ్రంథమనిగణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్యానికి పునాది అనియువత దేశ అభివృద్ధికి బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ భారీ కార్యక్రమంలో అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతోపాటు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి,కల్పన , ఆదిత్య, న్యూ కాలనీ మియాపూర్ కాలనీ ఏ సంపత్ కుమార్. వై. రాము యాదవ్, జి. రవి, పి. సత్యం, వై. నరేష్, షేక్ చాంద్, నాగిరెడ్డి, సత్యనారాయణ, ఎ. సుధీర్ కుమార్, సత్యనారాయణ. నవీన్, బాస్కర్, మహేష్. రాజిరెడ్డి, యెల్లన్న, శ్రీనివాస్, కడారి రాజు, సాయిగౌడ్, కోటంగారి శ్రీను, వెంకట స్వామి, రాణి, భాగ్యమ్మ, లతా, లేక్ వ్యూ కాలనీ వాసులు మహిళలు కాలనీ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఓటమి ఎరగని కుటుంబం

- మరోసారి పురపోరుకు సిద్ధంగా భార్యాభర్తలు
- బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిగా పట్లోళ్ల నర్సింలు

తాండూరు, జనవరి 26 :






ఎన్నికల్లో ఓటమి ఎరగని పట్లోళ్ల కుటుంబం. మూడు పర్యాయాలుగా మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపు సాధించారు. నాలుగోసారి పురపోరు ఎన్నికలకు భార్యాభర్తలు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే తాండూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీ జనరల్ కావడంతో బిఆర్ఎస్ పార్టీ తరపున చైర్మన్ పదవికి పట్లళ్ల నర్సింలు పేరుని ఖరారు చేశారు. ఇప్పటివరకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో చైర్మన్ అభ్యర్థి ఎవరు అనేది అధిష్టానం నాయకులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు. 2009నుంచి మూడు పర్యాయాలు ఒకే కుటుంబం నుంచి కౌన్సిలర్ గా గెలుపు సాధించారు. 2009లో మొదటిసారి పట్టణంలోని సాయిపూర్ 9 వ వార్డు నుంచి పోటీ చేసిన పట్లోళ్ల నర్సింలు ప్రత్యర్థి అభ్యర్థులపై గెలుపు సాధించారు. 2014లో రెండవసారి కూడా అదే వార్డ్ నుంచి పోటీ చేసిన నర్సింలు సతీమణి సావిత్రమ్మ రెండవసారి గెలుపు సాధించారు. 2019లో మూడవసారి ఎన్నికల పోరులో అదే వార్డ్ నుంచి దీపా నర్సింలు గెలుపు సాధించి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. గడిచిన మున్సిపల్ ఎన్నికలలో దీప నర్సింలును చైర్మన్ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అప్పట్లో ఎంతో ప్రయత్నం చేసినప్పటికీ రాజకీయ కారణాల వల్ల సాధ్యం కాలేకపోయింది. ఈసారి మున్సిపల్ పీఠం బీసీ జనరల్ కు రిజర్వు కావడంతో భార్యాభర్తలిద్దరూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. సాయిపూర్ తొమ్మిదో వార్డు నుంచి దీప నర్సింలు పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా సాయిపూర్ లోని పదో వార్డ్ నుంచి పట్లోళ్ల నర్సింలు పోటీకి సిద్ధమయ్యారు.



# అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- అంబేద్కర్ నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ.. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫిజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. దేశభక్తి, రాజ్యాంగ విలువలు ప్రతిబింబించేలా ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి మియాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమై, దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ రూపకల్పనకు కృషి చేసిన మహానుభావులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని అన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను గుర్తుచేసే గొప్ప సందర్భమని తెలిపారు. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇటువంటి సహాయం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి పిల్లవాడు చదువులో ముందుకు సాగేందుకు సమాజం సహకరించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశవ్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. సామాజిక సమానత్వం, విద్య, అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, గోపాల్, జగదీశ్వర్, రఘునందన్ రావు, యాదగిరి, వినోద్, బాబి, చిన్న యాదగిరి, శోభన్ బాబు,పెద్ద యాదగిరి, సన్నీ, ఆనంద్ పాల్, రిపోర్టర్ అశోక్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.



# మాదాపూర్ వార్డ్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మాదాపూర్ నీలగిరి వార్త

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనీ మాదాపూర్ వార్డు కార్యాలయంలో మాదాపూర్ డీ.సీ. బాలకృష్ణ , కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ లు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తాండూరు,జనవరి26 నీలగిరివార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకల్లో తాండూరు ప ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆయా పాఠశాల విద్యార్థులు చేసిన విన్యాసాలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డి నగర్ కాలనీ, ఫేజ్1 లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

మల్లారెడ్డి నగర్ కాలనీ, ఫేజ్1 లో 77వ గణతంత్ర దినోత్సవం మరియు స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం అధ్యక్షులు పద్మ గిరి ఉపాధ్యక్షులు ఓంకార్ రెడ్డి ,సి. శివరాజ్, హనుమంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి డి. సికందర్ రావు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను విజయవంతం చేయడంలోసభ్యులు రామ్ రెడ్డి, కిష్టా రెడ్డి, సూర్యచంద్ర రావు, నాయుడు, సుబ్బి రామ్ రెడ్డి, పెంటేష్, రవి చంద్రన్, తెలంగాణ సాయి, ఏ.వి. రావు, రమేష్, సంతోష్ రెడ్డి, మల్లికార్జున్, బ్రహ్మం, సత్యం, ఎ. శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మల్లారెడ్డి నగర్ ఫేజ్1 కి చెందినమాజీ గౌరవ అధ్యక్షులుకె. బాలరాజ్ , డి. శ్రీనివాసు , జి. దయాకర్ రెడ్డి , పి. లక్ష్మీ రెడ్డి , హైదవ ధర్మ జాగరణ మెంబెర్స్ ,ద్వారక1 అధ్యక్షులు హనుమంత్ రెడ్డి గారు,శ్రీ రామ్ రెడ్డి నగర్ అధ్యక్షులు నాగభూషణం గారు, నారాయణ రెడ్డి , చంద్రశేఖర్ గారు, డీఎల్ఎన్ చారి మహాదేవపురం అధ్యక్షులు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వారి సన్నిహితులు, శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని చరిత్రాత్మకమైన ఘన విజయంగా నిలిపారు.



# పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**- జాతీయ జెండా ఎగురవేసిన అధ్యక్షులు గండూరి క్రపాకర్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని, బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చాలామంది ప్రాణ త్యాగం చేశారని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవనం నందు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గండూరి కృపాకర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు పండుగ సమయంలో చిన్న చిన్న వ్యాపారులను ప్రోత్సహించాలని, చిన్న వ్యాపారుల వద్ద వస్త్రాలను కొనుగోలు చేయాలని, తద్వారా అనేక కుటుంబాలకు స ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్, ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరికొండ ప్రదీప్, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్ గుంటి మధుసూదన్, పిఆర్ఓ పాపని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**గండూరి బ్రదర్స్ వద్ద గణతంత్ర దినోత్సవం వేడుకలు**

సూర్యాపేట పట్టణం లోని గండూరి బ్రదర్స్ షోరూం వద్ద గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్ జాతీయ జెండా ను ఎగురవేశారు. గండూరి శంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.





# కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ పట్టణంలోని గాంధీ బజారులో జాతీయ పతాకాన్ని అధ్యక్షులు నీల బుచ్చయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న వేల భారతదేశ ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కర్నాటి గోవర్ధన్ ,ప్రధాన కార్యదర్శి కుంచకూరి లక్ష్మణ్, కోశాధికారి నేలంటి రమేష్, అసోసియేషన్ సభ్యులు గూడెల్లి రమేష్, తడకమళ్ళ బిక్షమయ్య, కర్నాటి యాదయ్య, బండారు జగదీశ్వర్ ,నేలంటి కిరణ్, ఉప్పల ఓంకారం, తాడిచెట్టి శ్రీను, ఆలంపల్లి గోపి, నీల విశ్వనాథం, వనం ఇద్దయ్య, కల్వ తిరుపతయ్య, ఉప్పల ఆంజనేయులు, యాద కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గాంధి మహాత్ముని ఆలోచనా విధానం ప్రపంచానికి ఆదర్శం

**- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు**

**- జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అహింస మార్గంలో సత్యాగ్రహం ఆయుధంగా అలుపెరగని పోరాటం చేశారని గాంధీజీ చూపిన మార్గం ప్రపంచానికి ఆదర్శనీయమని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆలోచనా విధానం ప్రపంచానికి ఆదర్శనీయమని శాంతి అహింస సత్యాగ్రహాలు ఆయుధంగా గాంధిజి పోరాటం చేశారని అన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని తొలగించడం దురదృష్టకరమని అన్నారు. గాంధీ మహాత్ముడు లేని భారతదేశాన్ని ఊహించుకోలేమని ఆయన సందర్భంగా అన్నారు. ఆర్యవైశ్యులు అందరు కూడా ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులు కుక్కడపు జానకి రామయ్య ను ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం క్రమశిక్షణ సంఘం నాయకులు బండారు రాజా, రాచర్ల కమలాకర్, మొరిశెట్టి శ్రీనివాస్, తప్సి గాంధి, పేరూరి అశోక్, చల్లా లక్ష్మీప్రసాద్, వెంపటి సురేష్, ఈగ దయాకర్ ,బ్రాహ్మణపల్లి మురళి, గుండా శ్రీధర్, కలకోట లక్ష్మయ్య, కుక్కడపు శ్రీనివాస్, కర్నాటి వంశీ, పోతుగంటి వెంకటేశ్వర్లు, వెంపటి శ్రీను,వాస లక్ష్మీనారాయణ, తల్లాడ సోమయ్య, కర్నాటి కృష్ణ, గుండా శ్రీదేవి, కలకోట అనిత తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఎగరవేసిన కరస్పాండెంట్ సి. రాజ్ కుమార్ రెడ్డి**

**- ముఖ్యఅతిథిగా హాజరైన డి.ఎస్.పి శ్రీనివాసరావు**

**దేవరకొండ నీలగిరి వార్త**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం చిన్నారుల సంస్కృతిక నృత్య కార్యక్రమాలను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరుకాగా వారిని చిన్నారులు స్వాగత పువ్వులు వేస్తూ తోడుకొని వచ్చారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం నా మాతృభూమి అంటూ సాగిన జాతీయగీతంలో జాతీయత దాగుందని తెలిపారు. 77 ఏళ్ల మన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తున్నాయని తెలిపారు. ప్రజలందరూ సోదర సోదరి భావనతో జీవించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇటీవల జరిగిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సి రాజ్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, ఎన్విటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో క్రీడా బహుమతులను అందజేసిన డి.ఎస్.పి శ్రీనివాసరావు

**దేవరకొండ నీలగిరి వార్త**

క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందించు కునేటువంటి అవకాశం ఉంటుందని దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేయడానికి జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ సి.రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో గ్రాండ్ వెల్కమ్ నిర్వహించగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల నిర్దేశించి డిఎస్పి మాట్లాడుతూ ప్రతి విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడ శక్తిని బయటికి తీయాలని తెలిపారు. విద్యతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ డిఎస్పిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, ఎన్విటి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జండా ఎగరవేసిన చైర్మన్

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతదేశానికి రాజ్యాంగం రచించబడి 77 సంవత్సరాలు పూర్తయిందని దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆమె ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై మాట్లాడుతూ భారతదేశం రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ ఎంపీపీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ సౌండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ పక్కన సాగర్ సౌండ్స్ వారి సౌజన్యంతో కల్యూరి ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాపు వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ బీరవోలు శేఖర్ రెడ్డి హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ సౌండ్స్ అధినేత కల్యూరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు శామ్యూల్ జాషువా, సాయి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# 77వ భారత గణతంత్ర దినోత్సవం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



కొండమల్లేపల్లి పట్టణంలో 77వ భారత గణతంత్ర దినోత్సవన్ని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి గారు పాల్గొని జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపార త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిపూర్ణం చేసి, జాతీయ సమైక్యతను, సమగ్రతను సంర క్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తోంది భారత రాజ్యాంగమని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు 26 జనవరి 1950 ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని తెలిపారు. భారత దేశ ప్రజలందరికీ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మన భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అగ్ర శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, వైసీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ –వెంకటయ్య, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంనగర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్**

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**



ప్రజాస్వామ్య విలువలు సామాజిక సమా నత్వం న్యాయం అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని నిజాం నగర్ సర్పంచ్ వింజ మూరి శశికళ శేఖర్ అన్నారు. డిండి మండలంలోని నిజాంనగర్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ జాతీయ పథకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూగ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని సర్పంచ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య ,పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు , వార్డు సభ్యులు మదాసు చందనసురేష్ ,ఇంజమూరి విశ్వనాథ్ ,భూతం వెంకటమ్మ ,ఇంజమూరి వెంకటమ్మ ,మాజీ సర్పంచ్ భూతం నరేష్ గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ తాఫీ కార్మిక సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- జై శ్రీరామ తాఫీ కార్మిక సంఘానికి కృషి చేస్తా ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణ అభివృద్ధిలోజై శ్రీరామ తాఫీ కార్మిక సంఘం దేవరకొండ కృషి ఉందని విస్తరిస్తున్న పట్టణంలో బహుళ అంతస్తులతో నిర్మాణాలు చేపడుతూ పట్టణ అభివృద్ధికి తనతో పాటు కృషి చేస్తున్నారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాను అధ్యక్షులు సిరమోని రాములు యాదవ్ తో కలిసి ఎగరవేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అధ్యక్షులు శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. రాజ్యాంగం ద్వారా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గౌరవ అధ్యక్షులు సంగం పి ఎస్ టి లు ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు ఆవిష్కరించారు. పబ్లిక్ క్లబ్ లో జాతీయ పతాకాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ఆవిష్కరించారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని సంఘ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి రవీందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ.అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా మహదేవ్,సింగిరికొండ రవీందర్, పెండెం చంద్రశేఖర్, కరుణాకర్ రెడ్డి,రాచర్ల కమలాకర్, కర్నాటి సురేందర్, కక్కిరేణి చంద్రశేఖర్, ఎలిమినేటి అభినయ్, వేణుగోపాల్, పాండురంగాచారి, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**కిరాణా మర్చంట్స్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్...**

కిరాణా మర్చంట్స్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ భవన్ లో జాతీయ పతాకాన్ని సంఘ అధ్యక్షులు వెన్న రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పాలవరపు నరసింహ





రావు,కోశాధికారి చల్లా విశ్వం,కుక్కడపు జానకి రాములు,పోతుగంటి వెంకన్న, వీరవెల్లి రామ్మూర్తి,వెంపటి రమేష్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో...**

సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ,డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ. అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,పట్టణ ప్రముఖులు,వివిధ పార్టీల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తాసిల్దార్ అవార్డు పొందిన హనుమంతు శ్రీనివాస్ గౌడ్

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలో ఉత్తమ సేవలకు గాను అందించిన పురస్కారాలకు డిండి తాసిల్దార్ గా పని చేస్తున్న హనుమంతు శ్రీనివాస్ గౌడ్ ఉత్తమ తహసిల్దారుగా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను జిల్లా స్థాయి గుర్తించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు .తనకు అందించిన అవార్డు ద్వారా మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## ఉత్తమ సేవలకు జిల్లా ఉత్తమ అవార్డు

**దేవరకొండ నీలగిరి వార్త**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ,ఎస్పీ చేతుల మీదుగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి జిల్లా ఉత్తమ ఆర్డీవో గా అవార్డును సోమవారం స్వీకరించారు. దేవరకొండ ఆర్డిఓ గా పనిచేస్తున్న రమణారెడ్డి డివిజన్లోని ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంలో అంకితభావంతో పనిచేసి జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికై స్వీకరించారు. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్డీవోను ఆర్డీవో కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ , దేవరకొండ డివిజన్ పట్టణ జర్నలిస్టులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ అయుబ్ ఖాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 27**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృపాకావిష్కరణ చేసి మాట్లాడారుబ్రిటిష్ వలసవాదుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరులైన అమరవీరుల త్యాగ ఫలితశీగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన అన్నారు దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతోమంది త్యాగధనులు పోరాడారని కొనియాడారు దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం తో పాటు యావత్ ప్రపంచం గర్వించే విధంగా 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రస్తుతం చట్టాలు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కూడా ఏర్పాటయిందని అన్నారు భారతదేశం ఉన్నంతకాలం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ ఏపిఎం శ్రీనివాస్ ఏఎస్ఐ సాలయ్య మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు ఎగరవేసి మాట్లాడుతూ స్వాతంత్ర ఫలాలు కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ప్రజలందరికీ ప్రజాస్వామ్య ఫలాలు అందించడం కోసం రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించడం జరిగిందని తెలిపారు. ఆయన యొక్క స్ఫూర్తిని ప్రజాస్వామ్య వాదులంతా కీర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు నీల సంజీవ్ కుమార్, జిల్లా కోశాధికారి మేదరి భాస్కర్, భవనం నిర్మాణ కమిటీ అధ్యక్షులు సమడం జయరాములు, తో పాటు జిల్లా నాయకులు మండల నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోగువారిగూడెం లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ జనవరి 26**




77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ కొండ అరుణ-సోమయ్య జాతీయ జెండాని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ మాట్లాడుతూ మనకు 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చినప్పటికీ 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అప్పటి నుండి భారతు సర్వసత్తాక, ప్రజాస్వా మిక గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించిందని అన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో కూడా ప్రధానోపాధ్యాయులు కోటియ జెండానావిష్కరించారు. అలాగే నంది అవార్డు గ్రహీత ద్రోణాచారిని ఘనంగా సన్మానిం చారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో గ్రామానికి సంబంధించిన తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండ్ల పద్మమ్మ, పంచాయతీ కార్యదర్శి జగదీష్, వార్డు మెంబర్లు, గౌని మమత,బండ్ల శ్రావణి, ముద్దం సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్ చారి, అంగన్వాడీ టీచర్స్ ఝాన్సీ రాణి, మల్లేశ్వరి, గ్రామ పెద్దలు అయినంపూడి సాంబ శివరావు, సంక్రాంతి లక్ష్మారావు, శ్రీనివాసరావు, మైలపల్లి వెంకటేశ్వర్లు, బందనకంటి ద్రోణాచారి ఊట్ల సైదా రావు, బండ్ల పాపయ్య, వడ్ల ముడి సంజయ్,మాజీ సర్పంచ్ కొండా వెంకటయ్య, మేకల రఘు, నామ అశోక్ కొండా సతీష్,బండ్ల నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం స్పోర్ట్స్ అసోసియేషన్ క్యాలెండర్లను ఆవిష్కరించిన యాదవ సంఘం

- గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన యాదవ సోదరులు

**దేవరకొండ నీలగిరి వార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం క్యాలెండర్లు మరియు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్యాలెండర్లు సంఘ పెద్దల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించబడినాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మన దేశ స్వాతంత్ర్యం మరియు గణతంత్ర వ్యవస్థ గురించి సంఘ పెద్దలు మాట్లాడారు. అనంతరం దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర జవాన్లకు నివాళులు అర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు నోముల అంజి యాదవ్, నాగరాజ్, రామచంద్రం, భక్తుల అవినాష్, నోముల లింగయ్య మాట్లాడుతూ,దేశభక్తి, ఐక్యత, సామాజిక బాధ్యతపై విలువైన సందేశాలు ఇచ్చారు. యువత దేశానికి సేవ చేసే మార్గంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించారు. అందరి సహకారంతో గణతంత్ర దినోత్సవం అత్యంత ఆత్మీయంగా, దేశభక్తి భావాలతో విజయవంతంగా జరిగింది.



## విజయం సాధించిన క్రికెట్ టీంకు 5,000 అందజేత

- ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన టీంకు 5000 రూపాయల నగదును దేవరకొండ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు సోమవారం తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొంఢ్ర శ్రీశైలం చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కొంఢ్ర శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్రీడా స్ఫూర్తి కి అభినందిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు





**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో సోమవారం పాత పెట్రోల్ బంక్ వద్ద నిర్వహించగా జాతీయ జెండాను ముఖ్య అతిథి ఉప్పల రమేష్ (అడ్వకేట్) దేవరకొండ మండల సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు మలిపెద్ది లక్ష్మీనారాయణ, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ వైద్యులను పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగం రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తున్నాయని అన్నారు భారతదేశ ప్రజలందరూ రాజ్యాంగానికి లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి అనంతరం స్వీట్లు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రిజ్వాన్, కోశాధికారి దువ్వ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి, రత్నాకర్ రావు, బాబా, పులిజాల రాంబాబు, బిక్షపతి ,అక్బర్, శంకరాచారి, శేఖర్, పంతులాల్, అఫ్రుద్దీన్, రూప్ సింగ్ కాంతమ్మ, పొట్ట బిక్షపతి, మల్లేష్, రాజేశ్వరరావు,రాంబాబు, సత్యనారాయణరావు, బి.యాదగిరి, లింగస్వామి,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల్లో జాతీయ జెండా

**నీలగిరి వార్త/ జనవరి 26/ మిర్యాలగూడ**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం వాడవాడల్లో జాతీయ జెండా రెపరెపలాడింది ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం ఉండాలని, మనుషులందరూ సమానమే అని అందరికీ ఉద్యోగ ఉపాధి విద్య వైద్యం తదితర రంగాల్లో సమాన అవకాశాలని కల్పించాలని అత్యంత దృఢంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగం నేటికీ 77 సంవత్సరాలు పురస్కరించుకున్నందున మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి భారత రాజ్యాంగం గురించి కొనియాడారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పుట్టల మధు జండా ఆవిష్కరించి మాట్లాడారు, ఈ దేశంలో ప్రతి ఒక్కరు విద్యా వైద్యం ఉద్యోగ రంగాలలో స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నరాని అన్నారు అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామీణ స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి రెండవ మూడవ బహుమతులను కార్యదర్శి గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, అంబేద్కర్ ప్రధాన కార్యదర్శి రమణపల్లి సంజయ్ చేతుల మీదుగా అందించారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండెబోయిన మల్లయ్య వార్డు మెంబర్లు బొంగర్ల సూకన్య వినోద్, మాతంగి సుధీర్, మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, రేగటి రవీందర్ రెడ్డి



వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, ఏఈఓ నితిన్అంబేద్కర్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉగ్గే మునీశ్వర్, గుడు గుంట్ల సుందర్, పుట్టల దినేష్, మాజీ అధ్యక్షుడు అనిల్, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు వంటపాక వంశీ గుడు గుంట్ల కిరణ్, ,గిరి కోటేష్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జానీ

**నీలగిరి వార్త/ జనవరి 26/ మిర్యాలగూడ**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మిర్యాలగూడలోని ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జానీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చిందని, భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులునృత్యాలు ప్రదర్శిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- పాఠశాలకు వాటర్ వాటర్ ప్యూరి ఫైడ్, టేబుల్స్ , చైర్లు అందజేత
- విద్యార్థులకు రామాయణం పుస్తకాలు అందజేసిన సర్పంచ్
- పాఠశాల అభివృద్ధికి మరింత మరింత చేస్తాం- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య
- కొత్తపల్లి గ్రామ సర్పంచ్ దస్రు నాయక్

**నేరేడుగొమ్ము నీలగిరి వార్త**

నేరేడు గోమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల హెడ్మాస్టర్ రేణుక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ దస్రు నాయక్ విద్యార్థులకు పదివేల రూపాయలు విలువ చేసే అవసరమైన సామాగ్రితో పాటు రామాయణం పుస్తకాలను, అదేవిధంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య పాఠశాల పాఠశాల విద్యార్థులకు 52 వేల రూపాయల అవసరమైన వాటర్ ప్యూరిఫైడ్ పాఠశాలకు అవసరమైన టేబుల్స్ చైర్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం అధ్యాపక బృందం వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లోకసాని కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.గ్రామ అభి



వృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పాఠశాల మరుగునపడి దీనస్థితికి వచ్చిందని ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వను ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని పాఠశాలను విద్యార్థులకు మరింత ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించామని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాఠశాల అధ్యాపక బృందం విద్యా కమిటీ చైర్మన్ యాదమ్మ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డా.దీపక్

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 26:**

నల్గొండ జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా మర్రిగూడ యు పి హెచ్ సి డాక్టర్ గట్టుప్పల్ మండలం తేరటు పల్లి గ్రామానికి చెందిన కానుగుల వెంకటయ్య కుమారుడు కానుగుల దీపక్ జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికయ్యారు. విధుల పట్ల వారు చేసిన విశిష్ట సేవలతో పాటు, రోగులకు మెరుగైన వైద్యం అందించినందుకుగాను ఉత్తమ సేవ పురస్కారాలకు ఎంపిక కావడంతో,ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో ప్రశంసా పత్రము అందుకున్నారు. ఈ సందర్భంగా దీపక్ ను పలువురు మండల, గ్రామ ప్రజలు, తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో గొప్ప ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు.



# దళిత యువకుడు రాజేష్ మృతి పైన్యాయం కావాలని అడిగినందుకు, బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ తగలబెట్టడం అగ్రవర్ణాల ఆదిపత్యానికి పరాకాష్ట

- రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పోరుబాట ఆగదు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:,జనవరి26**

మునగాల:కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ ను చిత్రహింసలు పెట్టి తన మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై సుధీర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగం, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని ఉద్యోగ బాధ్యతలు నుండి డిస్మిస్ చేయాలని, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చలో కోదాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన కోదాడ మాజీ శాసన సభ్యులు లు బీసీబిడ్డ బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మలు తగలబెట్టడం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల అగ్రవర్ణాల ఆధిపత్యానికి పరాకాష్ట అని బిఆర్ఎస్ పార్టీ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెంది రెండు నెలలు కావస్తున్నా రాజేష్ కుటుంబానికి జరిగిన అన్యాయం పై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలుస్పందించకపోవడంబాధాకరమన్నారు, బాధ్యులపై చర్యలుతీసు కోకుండాఅడ్డుపడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజేష్ మృతికికారణమైన పోలీసు అధికారులను పాత్రధారులను సూత్రధారులను కాపాడుతూ వస్తున్న మంత్రి ఉత్తమ్ దంపతుల కుట్రకోణాన్ని ఈనెల 24న చలో కోదాడ కార్యక్రమం సందర్భంగా మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ భారీ ర్యాలీ బహిరంగ సభలో బయట పెట్టారన్నారు, దీంతోవ్యక్తిగతంగా తమ యొక్క పదవులకు తమ రాజకీయ ఆధిపత్యానికి కోదాడ హుజూర్నగర్ ప్రజలు ముగింపు పలుకుతారని భయంతో ఉత్తమ్ దంపతులు కోదాడ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో కాంగ్రెస్ పార్టీ అగ్ర కుల నాయకులను రెచ్చగొట్టి ఆదివారం బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మల దానానికి పూనుకోవడందురదృష్టకరమన్నారు,ఒక దళిత యువకుడి మృతిపై స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని పోరాడుతున్న బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మల దహనంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాక్షసానందం పొందటంతప్ప సాధించింది ఏమీ లేదన్నారు, రాజేష్ మృతిలో గత రెండు నెలలుగా జరుగుతున్న ప్రతి విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనియాంశమైందని, వాస్తవాలు ఏమిటో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రజల ముందు ఉంచారని, వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని,




అధికార దర్పంతో విర్రవీగుతున్న ఉత్తమ్ దంపతులకు రానున్న కాలంలో ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అన్నారు, దేశం మొత్తం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్న వేలకోదాడ నియోజకవర్గంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు జరగకుండా, ఉత్తమ్ దంపతుల రాజ్యాంగం అమల్లో అవుతుందా అని వారు ప్రశ్నించారు,చట్టాన్ని రాజ్యాంగాన్ని రక్షించాల్సిన పోలీసులు ఉత్తమ్ దంపతుల రాజ్యాంగానికి తలొగ్గి దళిత వర్గాలపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి లాకప్ డెత్ చేసి(చంపటం) న్యాయమా అన్నారు రాజ్యాంగ బద్ద పదవులు అనుభవిస్తున్న ఉత్తమ్ దంపతులకు ఏమాత్రం రాజ్యాంగంపై నమ్మకం ఉన్న చట్టాన్ని గౌరవించి తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ఒక దళిత యువకుడు కార్ల రాజేష్ ని అక్రమంగా చిత్రహింసలు పెట్టి చంపిన ఎస్సై సురేష్ రెడ్డిని వారి ఉద్యోగాన్ని ఉన్న విలువ ఒక దళిత యువకుడి ప్రాణానికి లేదని వారు ప్రశ్నించారు,ఈసమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలఅధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, ఎల్ నాగబాబు, గట్టి గురుమూర్తి, రాజేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ ను అభినందించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

- రాజేష్ వేసిన పెన్సిల్ ఆర్ట్ కలెక్టర్ బహుకరణ

**కొత్తగూడెం, నీలగిరి వార్త జనవరి 26:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా యువ కవి, చిత్రకారుడు రాజేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాను వేసిన పెన్సిల్ ఆర్ట్ ను కలెక్టర్ కు అందజేశారు. చిత్రాన్ని ఆసక్తిగా తిలకించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ చిత్రం చాలా బాగా గీసారని రాజేష్ ను అభినందించారు. గతంలో జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చిత్రాన్ని కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో వారికి బహుకరించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ ఒక కవిగా సమాజాన్ని, ముఖ్యంగా యువతలో చైతన్యాన్ని కలిగించే గీతాన్ని త్వరలో ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు.



# బొల్లం మల్లయ్యయాదవ్, ఖబర్దార్“మంత్రిఉత్తమ్ దంపతులకు

## - క్షమాపణ చెప్పకుంటే నియోజకవర్గంలో తిరగనివ్వం.

- మునగాల మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగిరెడ్డి విజయమ్మ, హెచ్చరిక......
- అభివృద్ధిపై ఎక్కడికైనా చర్చకు సిద్ధం.......- నువ్వు చేసిన అన్యాయాలు అక్రమాలపై రా తేల్చుకుందాం......- తప్పుడు కూతలు కూస్తే పొలిమేర దాటిస్తాం ఖబడ్దార్ బొల్లం....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 26**

మునగాల:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ విజ్ఞతకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ మునగాల మండల మహిళ అధ్యక్షురాలు నాగిరెడ్డి విజయమ్మ, మండిపడ్డారు.సోమవారం మండల పరిధిలోని ముకుందాపురం నివాసంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం అహంకారానికి నిదర్శనమన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్, తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. 60 వేల ఓట్లతో ఓడిపోయిన సిగ్గు రాలేదని తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నియోజకవర్గంలో బొల్లంను అడుగడుగునా అడ్డుకుంటామని, ఆయన రాజకీయ పతనానికి ఈ వ్యాఖ్యలే పునాది అవుతాయని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము ఎక్కడికైనా సిద్ధమని నువ్వు చేసిన అన్యాయాలు, అక్రమాలపై చర్చించేందుకు రా తేల్చుకుందామని సవాల్ విసిరారు.మరోసారి తమ అభిమాన నాయకులపై తప్పుడు కుతలు కుస్తే పొలిమేర దాటించి కొడతమని



హెచ్చరించారు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్టును అందజేసిన టిడిపి నాయకుడు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

తాళ్లపూడి రిపబ్లిక్ డే సందర్భన్గా తాళ్లపూడి మండలం పెద్దెవం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తీగిరిపల్లి కనకరత్నం గ్రామం లోని యువకులకు క్రికెట్ కిట్ ని అందించారు. ఆటలతో పాటు యువకులు అంతా చదువులో కూడా ముందుండాలని కనకరత్నం కోరారు. యువతను ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్ అందించిన కనకరత్నం కి అభినందనలు తెలిపారు. ప్రవీణ్, చంద్రరావు, భాస్కర్, శేఖర్, కీర్తన, వినయ్ తడితరుల పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# మండలంలో 24 గంటలు అంబులెన్స్ సర్వీస్

- ఉమ్మడి ఖమ్మం జిల్లా పోగ్రామ్ మేనేజర్ నజీరుద్దీన్

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 26,నిలగిరి వార్త న్యూస్:**

అన్నపురెడ్డిపల్లి మండలంలో నిన్న ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజిరుద్ధిన్ వెంటనే స్పందించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా 24 గంటలు మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేయటం జరిగింది,ప్రతినెల 60 నుంచి 80 వరకు క్షతగాత్రులను, గర్భిణీ స్త్రీలను హాస్పటల్ కు తరలించదానికి 108 సేవలను మండల ప్రజలు ఉపయోగించుకోవడం జరుగుతుందని,మండలలోని గర్భిణీలు, ప్రమాద క్షతగాత్రులు, మరియు అత్యవసర సమయంలో ప్రజలు 108 అంబులెన్స్ సేవలనుమరింతగా ఉప యోగించుకోవాలని కోరారు, అత్యవసర పరిస్థితులలో చుట్టుపక్కల మండలాల పరిధిలోని గ్రామాలకు కూడా 108 సేవలను ప్రజలు ఉపయోగించుకోవడం జరుగుతుందని తెలియ జేయడం జరిగింది.




# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

- విబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని,దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఏఐసీసీ పిసిసి ఆదేశాల మేరకు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు & కూడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజావ్యతిరేక విధానాలను నిలిపివేసి, పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పనులకు సంబంధించి వేతనాలు 100% కేంద్రం నుండి వచ్చేవని ఇప్పుడు కేంద్రం 60 శాతం భరిస్తే, మిగతా 40% భారం రాష్ట్ర ప్రభుత్వాలపై పడుతుందన్నారు. ప్రజలకు ఉపాధి హక్కు పంచాయతీలకు పాలన హక్కులు తిరిగి కల్పించాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ,



గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.కొత్త చట్టంతో సాంకేతిక సమస్యలు ఏర్పడతాయని, కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయి అన్నారు.విబీ జీ రామ్ జీ చట్టం ద్వారా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు తగ్గుతాయని, పట్టణాలకు వలసలు పెరిగి.. గ్రామీణ జీవన ప్రమాణాలు తగ్గిపోతాయన్నారు.

# దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం

- శాశ్వత అధ్యక్షుడు లయన్ రవీందర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో.

- గణతంత్ర వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ దేశాయిపేటరోడ్ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశాయిపేట రోడ్ వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు డాక్టర్. లయన్ ఆడెవి రవిందర్ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రజలకు పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ఈతరం రవిందర్ మాడ్లాతూ స్వేచ్ఛ సమానత్వం నాయాన్ని అందజేస్తు. మూల్యమైన వరం ఇచ్చింది మన రాజ్యాంగం అని అన్నారు.ఈ ప్రత్యేక రోజుని గుర్తు చేస్తు వర్తక మిత్రులకు, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు లయన్ ఆడెపు రవీందర్ తెలిపారు. రవిందర్ ఈ కార్యక్రమంలో కోశాధికారి శిల్ప మాధవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మార్గం నాగరాజు, కానుగంటి అశోక్,గోరంట్ల రవి ప్రసాద్, అనపర్తి సురేష్, వడ్నాల నరేందర్,తిరుమల రమేష్, జె కే రమేష్, ప్రభాకర్, రామ రాజేష్ కన్నా, విదామత్ అలీ , నయీముద్దీన్ , ఆడెపు ప్రశాంత్, పూర్ణ చందర్, రఘు, నాది శశి కుమర్, రామకృష్ణ, కంభపాటి వెంకటేశ్వర్లు, . ఆడెపు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# గోవిందాద్రి గోశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ మహోత్సవాలు





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవమూర్తుల ఆలయం ప్రక్కన గోవిందాద్రి గోశాల లో గణతంత్ర దినోత్సవ మహోత్సవాలు ఈరోజు ఉదయం 10 గంటలకు ఎంతో వైభవంగా నిర్వహించబడినది గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు శ్రీ వరయోగుల లక్ష్మణస్వామి మరియు శ్రీ గోవిందరాజ దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి వారి ఆధ్వర్యంలో గోవిందాద్రి గోశాల యందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో వైభవపీతంగా నిర్వహించబడినది ముఖ్యంగా ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వతంత్ర సమరయోధులను సన్మానించడం జరిగినది ప్రముఖ స్వతంత్ర సమర యోధులు బొమ్మినేని శ్రీనివాసరెడ్డి (ఆల్ ఇండియా స్వతంత్ర సమరయోధుల సంఘం కన్వీనర్) కత్తెర శాల కొమురయ్య (తెలంగాణ రాష్ట్ర స్వతంత్ర సమరయోధుల సంఘం ఉపాధ్యక్షులు) హనుమకొండ మల్లయ్య (ఉమ్మడి వరంగల్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల సంఘం సహాయ కార్యదర్శి) కొడిపాక సక్కుబాయి హనుమకొండ జిల్లా స్వాతంత్ర సమర యోధుల సంఘం అధ్యక్షురాలు స్వతంత్ర సమరయోధులు గుండు పెద్దన్న. కే జనార్ధన్. తోటా సమ్మయ్య. వీరగోని జనార్ధన్. డాక్టర్ కుమారస్వామి లను గణతంత్ర దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగినది.ముఖ్యంగా గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమమును స్వతంత్ర సమరయోధులు ఆల్ ఇండియా అసోసియేషన్ కన్వీనర్ ముఖ్య అతిథులు రాష్ట్ర పిసిసి కార్యదర్శి శ్రీ మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది వీరితో పాటు శ్రీగోవిందరాజ స్వామి దేవాలయ పాలకవర్గ సభ్యురాలు గూడా శారద గారు కాంగ్రెస్ నాయకులు కొమ్ము అమర్. పోలేపాక యాకూబ్. గొంతి మోహన్ రెడ్డి. షాబోదు యోగి. షాబోదు రణదీప్. మార్కెట్ చందర్ లతోపాటు పెద్ద ఎత్తున స్థానికులు విచ్చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడం జరిగినద పై కార్యక్రమంలో గోవిందా గోశాల వ్యవస్థాపకులు శ్రీ వరయోగుల లక్ష్మణస్వామి శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి మాట్లాడుతూ ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మన గోవిందాద్రి గోశాలలో ఈ వేడుకలు నిర్వహించుకోవడం ముఖ్యంగా ప్రముఖ స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించుకోవడం ఎంతో గర్వకారణమని ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయులను స్మరించుకుంటూ మన రాజ్యాంగాన్ని ఈ గణతంత్ర దినోత్సవం రోజున ఆవిష్కరించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన స్వతంత్ర పోరాటంలో అమరులైన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ ఈ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఎంతో గొప్ప విషయమని చెప్పడం

# కొండ పటేల్ కాలనీలో జాతీయ జెండా ఎగరవేసిన

- టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

1950 26 జనవరి లో రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని. కొండా పటేల్ కాలని లో 77వ గణతంత్ర దినోత్సవ రోజును చాలా ఘనంగా జరుపుకున్నారు, ఈ యొక్క కార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ ముఖ్యఅతిథిగా వచ్చి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగినది.ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా జనవరి 26 న గణతంత్ర దినోత్సవం గా రిపబ్లిక్ డే గా భారతదేశ వ్యాప్తంగా వాడ వాడల జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకుంటారు కొండా పటేల్ కాలనీ అధ్యక్షులు దౌడు నాగరాజ్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడ శారద , యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్రం కమల్ గూడ నవీన్ ఠాగూర్ బజరంగ్ సింగ్ పొన్నాల సంపత్ కాలనీ వాసులు వోడపల్లి రవి, శ్యామల మార్కు, కొండపర్తి శ్రీలత, ఎలగొండ శ్రీనివాస్, దామరకొండ విజయలక్ష్మి, బరిగల శ్రీలత, హుస్సేన్, రామగిరి శ్రీవిద్య, సంపత్ కుమార్, కొండమీద సదానందం, బల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.



# 27వ డివిజన్లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 27వ డివిజన్ పరిధిలో గోవిందరాజుల స్వామి గుట్ట ప్రాంతంలోని సుభాష్ సెంటర్లో సోమవారం ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, వరంగల్ కూరగాయల వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది చెక్కిలం ఉపేందర్, షాబాద్ సాయి, చె మ్మాల రాజేందర్, భాశుపాక సదానందం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లులో తెలంగాణ రాష్ట్ర మెకానికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

- జెండా ఆవిష్కరించిన. - తెలంగాణ రాష్ట్ర మెకానికుల సంఘం ఉపాధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఎండి జాఫర్.

వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జ్ రోడ్డు జాఫర్ ఆటోమొబైల్ ప్రాంగణంలో 77వ గణతంత్ర వేడుకలను తెలంగాణ రాష్ట్ర మెకానిక్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఎండి జాఫర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం సభ్యులు ప్రవీణ్, వాజిద్, రమేష్, రబ్బాని, సాదిక్,సంపత్, పరశురాం, రాము, మధు, సోను, రాజు తదితరులు పాల్గొన్నారు.



# 4శీ డివిజన్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ఎంతోమంది పోరాట యోధులు జరిపిన ఉద్యమాల వల్లనే మన భారతదేశానికి స్వాతంత్రం లభించిందని మన భారతదేశాన్ని పరిపాలించుకోవడానికి రాజ్యాంగం రూపొందించుకొని జనవరి 26 నుండే ప్రారంభించుకున్నామని అట్టి రోజుననే గణతంత్ర దినోత్సవం గా భావిస్తున్నామని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు 77 గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి రుద్రమాంబ సెంటర్ వాటర్ ట్యాంక్ లైన్ సతీష్ విగ్రహం వద్ద బాపూజీ నగర్ లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు ఇట్టి కార్యక్రమంలో నాయకులు కుసుమ సతీష్,మాచర్ల దీన్ దయాల్,మరుపల్ల గౌతమ్, ఆకుతోట ప్రవీణ్,ఆకుతోట సుధాకర్, ఆకుతోట సదానందం, తోట రాజేష్, ఆకుతోట అశోక్,బండారి నవీన్, నర్మెట అక్షయ్,వొగిలి శెట్టి రాఘవ,మాడిశెట్టి హరి, మాటేటి రజిత, కోరే కవిత, మైదం వీరస్వామి, వంగరి సురేష్, కందగట్ల విజయ్, వడ్డేపల్లి మహేష్,రాహుల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాలకు చెందిన విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గణతంత్ర దినోత్సవం భారతదేశానికి గర్వకారణమని, రాజ్యాంగం ద్వారా దేశం ఒక సార్వభౌమ, సామ్యవాద, సెక్యులర్ ప్రజాస్వామ్య గణతంత్రంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలతో ముందుకు సాగాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.కార్యక్రమంలో భాగంగా బోధ నేతర ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధ్యాపకులకు విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపల్ అందజేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ వేడుకల్లో కళాశాల వైస్ ప్రిన్సిపల్, రెహమాన్, సహాయక రిజిస్టర్ శ్రీలత, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శెట్పల్లిలో మిన్నంటిన గణతంత్ర సంబరాలు మువ్వన్నెల పండుగలో వెల్లివిరిసిన దేశభక్తి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శెట్పల్లి గ్రామంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ పురవీధులన్నీ దేశభక్తి నినాదాలతో మారుమోగగా, మువ్వన్నెల జెండా రెపరెపల మధ్య వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఘనంగా జెండా ఆవిష్కరణ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలతో గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామస్తులు

ఈ వేడుకల్లో గ్రామ యంత్రాంగం మరియు ప్రజలు భాగస్వాములై దేశం పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. పాలకవర్గం ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. విద్యాసంస్థలు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. యువత మరియు మహిళలు గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో తరలివచ్చి వేడుకలను దిగ్విజయం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల సందడివిద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, ప్రసంగాలు సభికులను ఆలోచింపజేశాయి. అనంతరం గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న పలువురు ముఖ్యులను అభినందించారు. గ్రామంలోని ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొనగా, అందరికీ మిఠాయిలు పంపిణీ చేయడంతో వేడుకలు ముగిశాయి.



# తెలంగాణ 'ఉత్తర శబరిమల'కు రాచకళ: ప్రాణ ప్రతిష్టకు తరలిరానున్న పందల రాజవంశీయులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

తెలంగాణ ఆధ్యాత్మిక భూపటంలో ప్రత్యేక గుర్తింపు పొందనున్న లింగంపేట మండల కేంద్రంలోని ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 1వ తేదీన అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి సాక్షాత్తు అయ్యప్ప స్వామి జన్మస్థలమైన కేరళలోని పందల రాజవంశీయులు ముఖ్య అతిథులుగా రానున్నారు. కేరళలో ఘనంగా ఆహ్వానం ఆలయ ధర్మకర్త సంగన్నగారి రవి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉన్నికృష్ణన్ నంబూత్రి, ఉదయ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రతినిధుల బృందం చెంగనూరులోని పందల రాజ్యానికి వెళ్లి రాజవంశీయులను సాదరంగా ఆహ్వానించారు. ముఖ్య అతిథులు పందల రాజవంశీయులు శ్రీ రాజా నారాయణ వర్మ రాజా, పునర్థం తిరునాల్ నారాయణ వర్మ రాజు గారితో పాటు ట్రావెన్ కోర్ బోర్డు చైర్మన్‌లను ఈ మహత్తర కార్యక్రమానికి ఆహ్వానించారు.

**"రాజవంశీయుల స్పందన"**

తెలంగాణలో నిర్మితమైన ఈ 'ఉత్తర శబరిమల' విశిష్టతను, ఆలయ నిర్మాణ శైలిని అడిగి తెలుసుకున్న రాజవంశీయులు.. ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతామని సానుకూలంగా హామీ ఇచ్చారు.

**ఆధ్యాత్మిక వేడుకకు సన్నాహాలు**

తెలంగాణలోనే ప్రత్యేక విశిష్టత కలిగిన ఈ ఆలయాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో తీర్చిదిద్దారు. ఏప్రిల్ 1న జరిగే ప్రతిష్టాపన మహోత్సవం కోసం ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ ఆహ్వాన కార్యక్రమంలో కామారెడ్డి అయ్యప్ప దేవాలయ ఉపాధ్యక్షులు పట్నం శెట్టి రమేష్, నగర్ గురుస్వామి రాజు, ఉత్తర శబరిమల దేవాలయ సభ్యులు చంద్ర మౌళి గురుస్వామి, ఉదయ్ గురుస్వామి, శ్రీకాంత్ గురుస్వామి లింగంపేట్, సిద్ధ గౌడ్ గురుస్వామి, రాజిరెడ్డి, సతీష్, ప్రసాద్, కృష్ణంరాజు, దత్తు, విక్రం రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ప్రతినిధులుగా భావించే పందల రాజవంశీయుల రాకతో లింగంపేట ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది అని అయ్యప్ప స్వామి భక్తులు వారి రాకని ఎదురుచూస్తున్నారు.




# సేవకు పట్టాభిషేకం: 'రోటరీ వోకేషనల్ ఎక్సలెన్స్' అవార్డును అందుకున్న ప్రముఖ సామాజిక వేత్త!

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి.**

దేశ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటుతున్న వేళ, కామారెడ్డి రోటరీ క్లబ్ సామాజిక సేవలో ధ్రువ తారల్లా మెరుస్తున్న వ్యక్తులను గౌరవించి తన ఉదారతను చాటుకుంది. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి అందించే 'రోటరీ వోకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు' ప్రదానోత్సవం నేడు ఘనంగా జరిగింది. నిరంతర సేవకు దక్కిన గౌరవం శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి భగవాన్ల ఆశీస్సులతో, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా పథంలో సాగుతున్న ముఖ్య సేవకులకు ఎర్రం విజయ్ కుమార్ గుప్తా కుఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. గత రెండు దశాబ్దాలుగా వారు అందిస్తున్న సేవలను రోటరీ క్లబ్ ప్రత్యేకంగా కొనియాడింది.

**ప్రశంసనీయమైన సేవా మైలురాళ్లు**

ఆధ్యాత్మిక సమన్వయంశ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయ జిల్లా సమన్వయకర్తగా పౌర్ణమి మరియు మంగళవారాల్లో నిరంతర అన్నదాన కార్యక్రమాల నిర్వహణ.

**విద్యా రంగంలో తోడ్పాటు**

కుప్రియాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గత 20 ఏళ్లుగా అవార్డులు అందజేస్తూ, జాతీయ పండుగల వేళ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు.

**ఆలయాల అభివృద్ధి**

ఇటీవల కట్టమైసమ్మ ఆలయానికి రేకుల షెడ్డు నిర్మించడంతో పాటు, అనేక ఆలయాల పునర్నిర్మాణానికి ఆర్థిక, హస్త సహాయం అందించడం.

**నిత్యాన్నదానం**

శాశ్వత పులిహోర దాతలుగా సేవా కార్యక్రమాల్లో తమదైన ముద్ర వేయడం.




కృతజ్ఞతా పూర్వక గౌరవంతమ సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించినందుకు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి సభ్యులకు మరియు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎన్. జైపాల్ రెడ్డి కి అవార్డు గ్రహీతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తమపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. సోషల్ మీడియా కోసం షార్ట్ హెడ్ లైన్స్: అవార్డుల పంట కామారెడ్డిలో ఘనంగా రోటరీ వోకేషనల్ ఎక్సలెన్స్ పురస్కారాల ప్రదానం! సేవయే మార్గం.. అవార్డే లక్ష్యం: 20 ఏళ్ల నిరంతర కృషికి దక్కిన గుర్తింపు.

# స్కూల్ పిల్లలకు ప్రత్యేక కంటి వైద్య పరీక్షలు

- యువత పిల్లలు కళ్ళ రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- సీనియర్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ రావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

**జనవరి 26**

పిల్లలు యువత కళ్ళ రక్షణక ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కల రక్షణ శరీరంలో అన్ని భాగాల కన్నా ముఖ్యమైనదని సీనియర్ ఆఫీసర్ బి.హరికిషన్ రావు తెలిపారు. కామారెడ్డి కలెక్టరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక అవార్డులు, ప్రశంస పత్రాలు పొందిన అనంతరం సీనియర్ కంటి వైద్యులు హరికిషన్ రావు విలేకరులతో మాట్లాడారు. హాలో అవార్డులు పొందిన కంటి వైద్యులు కిషన్ రావును వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. తన పరిధిలోని గాంధారి సదాశివనగర్ ఎల్లారెడ్డి పిట్లం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో కంటి పరిరక్షణకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య విధాన పరిషత్ విభాగంలో కంటి రక్షణకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సౌకర్యాలు, పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. తన పరిధిలో గాంధారి సదాశివ నగర్ ఎల్లారెడ్డి పిట్లం కమ్యూనిటీ ప్రాథమిక హెల్త్ సెంటర్లు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 474 ఐ వో ఎల్ కంటి వైద్య ప్రత్యేక సేవలు అందజేసినట్లు తెలిపారు. 377 కళ్లద్దాలను స్కూల్ పిల్లలకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.



యువత, స్కూల్ పిల్లలు, కళ్ళ రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మొబైల్ ఫోన్లు, యాప్, ఎలక్ట్రానిక్ స్క్రీన్, టీవీల ద్వారా కంటి చూపుకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని సూచించారు. పిల్లలు యువత ప్రతి వయస్సు వారు కంటి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని శత్రజ్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం అంబేద్కర్ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి తెలిపారు ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలో నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని







వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముం దుకు సాగుతుందని పేర్కొన్నారు. వేముల వాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంక ల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.

# కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త,**

**జనవరి 26:**



కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, శంకర్రావు, తాటి ప్రసాద్, సాయిబాబా, సలీం, చాట్ల వంశీ, చేవెళ్ల రాజు, రంగ రమేష్ గౌడ్, మామిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు కొడం కనకయ్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు రిపబ్లిక్ డేను పురస్కరించుకుని మువ్వన్నెల జెండాను ఎగరవేశారు స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఆంగ్లేయులతో కొట్లాడి ప్రాణాలను అర్పించి స్వాతంత్రాన్ని తీసుకు వచ్చారని గుర్తు చేశారు స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బీ.ఆర్. అంబెద్కర్ సారథ్యంలో రాజ్యాంగం రూపకల్పన చేశారనితెలిపారు రాజ్యాంగం అమలైన రోజు సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు భారత రాజ్యాంగం రచించి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసె ఆయుధాన్ని భారత పౌరులకు ఇచ్చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గున్నల నరేష్ తాటిపల్లి నరసింహస్వామి సహాయ కార్యదర్శి చిలుక దేవదాస్ సంయుక్త కార్యదర్శి కోడం సురేష్ రాంకిషన్ ఏరెడ్డి నరేందర్ రెడ్డి భోగ మధు భూంపల్లి ఆనందరావు కుమ్మరి రమేష్ సాగర్ల నరేందర్ రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కోటగిరి, జనవరి 26, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ఆధ్వర్యంలో మరియు మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా ఘనంగా స్వతంత్ర వేడుకలను సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో పథక ఆవిష్కరణ జరిగింది కోటగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఘనంగా పతక ఆవిష్కరణ చెప్పారు ఉమ్మడి మండలమైన మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ హనుమంతు ఆధ్వర్యంలో పతక ఆవిష్కరణ నిర్వహించారు. ఉమ్మడి మండలాల పోలీస్ స్టేషన్ ఎస్సై సందీప్ పతక ఆవిష్కరణ జరిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పథక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు అనంతరం వచ్చిన ప్రజలకు సీట్లను పంపిణీ చేసి ఆనంద ఉత్సవంగా జరుపుకున్నారు.



# వివేకానంద హై స్కూల్లో 77 గణతంత్ర దినోత్సవం దినోత్సవ వేడుకలు

**కోటగిరి, జనవరి 26, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి జెడ్పి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు గణతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీ వివేకానంద పాఠశాలలో పిల్లలు వాళ్ళ చదువులో ప్రతిభను కనబరిచిన వారికి అంటే క్లాసులో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు తోట శ్రీకాంత్ ఆధ్వర్యంలో 10వ తరగతి మార్కులు చూసి వారికి మెమొంటాను అందజేశారు ఫస్ట్ ప్రైజ్ సెకండ్ ప్రైజ్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది బాన్సువాడ నియోజకవర్గ సామాజిక సేవా కార్యకర్త తోట శ్రీకాంత్ చేతుల మీదుగా వారికి మెమొంటోలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయీ అవార్డులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఎంప్లాయీ అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి గరీమ అగర్వాల్ గారు ఐఏఎస్, జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి. గీతే గారు ఐపీఎస్ సిరిసిల్ల పరేడ్ గ్రౌండ్లో ఉద్యోగుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు గోపన్న గారి గణేష్, ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓ జి. అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్‌లను బెస్ట్ ఎంప్లాయీ అవార్డులతో సత్కరించారు. అవార్డులు అందుకున్న అనంతరం ఆలయానికి వచ్చిన ఉద్యోగులను ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి గారు శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవలను అభినందించారు. ఈ అవార్డులు ఆలయ ఉద్యోగుల్లో మరింత సేవాభావం బాధ్యతాయుతమైన పనితనాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.











# చందుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరణ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఇచ్చట ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# గోలివాడ సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లపై తాసిల్దార్ పర్యవేక్షణ..!!





- జాతర నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు.
- జాతర కమిటీకి కీలక సూచనలు.
- తాసిల్దార్ తూము రవీందర్ పటేల్.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 26:**

అంతర్గాం మండలం గోలివాడలో నిర్వహించనున్న సమ్మక్కసారక్క జాతరను దృష్టిలో ఉంచుకుని గద్దెల పనులను తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులతో మాట్లాడిన ఆయన, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు సమర్థవంతంగా కల్పించాలని సూచించారు. గద్దెల పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో పాటు, చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోకుండా నిరంతర పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అలాగే భక్తుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా రోడ్ల మరమ్మతులు, బ్యారికేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి అపరిశుభ్ర ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తాసిల్దార్ హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల కోసం వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని కూడా కమిటీ సభ్యులకు సూచించారు. సమ్మక్కసారక్క జాతరను భక్తులు శాంతియుతంగా, భద్రంగా జరుపుకునేలా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. జాతర నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని, బాధ్యతాయుతంగా పనిచేయాలని కమిటీ సభ్యులను ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి!

- డిఫాల్ట్ మిల్లర్లపై మొక్కుబడి చర్యలు.. సివిల్ సప్లై అధికారుల భారీ అక్రమాలు..- డేటా ఎంట్రీ ఆపరేటర్ అనుమానాస్పద లావాదేవీలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని అవినీతికి నిలయాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా పౌర సరఫరాల శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. కామారెడ్డిలోని ఈ శాఖ జిల్లా కార్యాలయంలో తాజాగా వెలుగుచూసిన అవినీతి అక్రమాలు ఈ విషయాన్ని బలపర్చుతున్నాయి. డేటా ఎంట్రీ ఆపరేటర్ అనుమానాస్పద లావాదేవీలు.. డిఫాల్ట్ మిల్లర్లపై మొక్కుబడి చర్యలు.. సివిల్ సప్లై అధికారుల భారీ అక్రమాలు.. ఏసీబీ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి! ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని అవినీతికి నిలయాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా పౌర సరఫరాల శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. కామారెడ్డిలోని ఈ శాఖ జిల్లా కార్యాలయంలో తాజాగా వెలుగుచూసిన అవినీతి అక్రమాలు ఈ విషయాన్ని బలపర్చుతున్నాయి. కలెక్టరేట్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆదివారం రాత్రి వరకు కొనసాగిన తనిఖీలలో అనేక లోపాలు బయటపడ్డాయి. ఈ మేరకు ఏసీబీ అధికారులు వివరాలను వెల్లడించారు. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మిల్లర్లపై మొక్కుబడి చర్యలు..2021-22 ఖరీఫ్ సీజన్‌లో 39 మంది మిల్లర్లు డిఫాల్ట్ అయ్యారు. కానీ, ఇద్దరు మిల్లర్లపైనే చర్యలు తీసుకున్నారు. ఇక ధాన్యం విషయానికి వస్తే.. 581 మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడింది. దీని విలువ రూ.64 లక్షలు ఉన్నట్టుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో 37 మంది మిల్లర్లు డిఫాల్ట్ కాగా, మళ్లీ ఇద్దరు మిల్లర్లపైనే చర్యలు తీసుకున్నట్టు అధికారులు గుర్తించారు. తద్వారా 19,529 మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడింది. దీని విలువ రూ.41 కోట్లు ఉన్నట్టుగా ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. 2023-24 ఖరీఫ్ సీజన్‌లో 7 మంది మిల్లర్లు డిఫాల్ట్ కాగా, ముగ్గురు మిల్లర్లపై చర్యలు తీసుకున్నారు. దీనివల్ల 5,194 మెట్రిక్ టన్నుల లోటు ఏర్పది. దీని విలువ రూ.2.5 కోట్లు. 2023-24లో గ్రీన్ హిల్స్



ఆగ్రో ఇండస్ట్రీస్ కస్టమ్ మిల్డ్ రైస్‌పై డిఫాల్ట్ చేసింది. దీంతో ఈ సంస్థపై క్రిమినల్ కేసు నమోదైంది. అయినా కూడా అధికారులు ఖరీఫ్, రబీ 2024-25 దిగుబడిని అదే మిల్లరుకు కేటాయించారు. సెప్టెంబర్ 2025 నుంచి ఇప్పటి వరకు కామారెడ్డి ఎంఎల్ఎస్ పాయింట్లు, బియ్యం మిల్లులను జిల్లా పౌర సరఫరా అధికారి, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ తనిఖీలు చేయలేదని గుర్తించారు. జిల్లా పౌర సరఫరా కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఉన్న ఒకరు అనుమానాస్పద లావాదేవీలకు పాల్పడినట్లు గుర్తించిన అధికారులు.. ప్రస్తుతం అతనిపై విచారణ జరుగుతోందని వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో లోపాలు ఉన్నప్పటికీ డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై జిల్లా పౌర సరఫరా అధికారి, జిల్లా మేనేజర్, డిప్యూటీ తహశీల్దార్లు చర్య తీసుకోవడంలో విఫలమయ్యారు. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన నష్టం వాటిల్లిందని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులపై అవసరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడించారు.

# సంకెపల్లిలో మానవత్వం చాటుకున్న పాలకవర్గం

- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.. ఆడబిడ్డలకు భరోసా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో సోమవారం నాడు గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో రెండు ముఖ్యమైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు నేతృత్వంలో సాగిన ఈ కార్యక్రమాల్లో పాలకవర్గ సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

**1. రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన గ్రామానికి చెందిన పోచంపల్లి అనిల్ కుటుంబాన్ని పాలకవర్గం పరామర్శించింది. ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సర్పంచ్ పర్శరాములు, ఉప సర్పంచ్ పండుగ శంకరయ్య మరియు 8 మంది వార్డు సభ్యులు కలిసి తమ సొంత నిధుల నుండి 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

**2. సుకన్య సమృద్ధి యోజనతో ఆడపిల్లలకు అండ**

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా, గ్రామంలోని జింక దుర్గేష్ - అనూష దంపతుల కుమార్తె పేరు మీద 'సుకన్య సమృద్ధి యోజన' (పోస్ట్ ఆఫీస్) ఖాతా ప్రారంభించేందుకు 1,000 రూపాయలను సర్పంచ్ పర్శరాములు అందజేశారు. ఆడపిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ చొరవ తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ పండుగ శంకరయ్య, వార్డు సభ్యులు నాంపల్లి నాగరాజు, మారవేణి కృష్ణవేణి, జెట్టి రాధా, చింతపల్లి మోహన్ రావు, ఎండి అజీజ్, నాగుల మమత రెడ్డివేని రాజు జింక





రామలక్ష్మి పాల్గొన్నారు అలాగే యాదవ సంఘం అధ్యక్షులు మారవేణి గంగయ్య, రెడ్డవేని వినయ్, జెట్టి అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# అనంతపల్లి సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండలం లోని అనంతపల్లి గ్రామంలో సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు రిపబ్లిక్ డేను పురస్కరించుకుని మువ్వన్నెల జెండాను ఎగరవేశారు సర్పంచ్ చిలుక బాబు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఆంగ్లేయులతో కొట్లాడి ప్రాణాలను అర్పించి స్వాతంత్రాన్ని తీసుకు వచ్చారని గుర్తు చేశారు స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బీ.ఆర్ అంబెద్కర్ సారథ్యంలో రాజ్యాంగం రూపకల్పన చేశారని తెలిపారు రాజ్యాంగం అమలైన రోజు సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు భారత రాజ్యాంగం రచించి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసే ఆయుధాన్ని భారత పౌరులకు ఇచ్చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనంతపల్లి ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ కుమార్ వార్డు సభ్యులు స్వర్గం కిరణ్ ఐతం అంజయ్య కంబాల లక్ష్మి మొగ్గయ్య ఐతం లహరి శ్రీనివాస్ జోగిని పెల్లి ప్రవీణ్ కవ్వంపల్లి కళ్యాణ్ కంబాల సతీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత అంగన్వాడి టీచర్ లత ఐకెపి సీఏ కల్పన ఆశ వర్కర్ యశోద ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అనంతపల్లి ప్రజా ప్రతినిధులు కుల సంఘాల పెద్దలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు







# మున్నూరు కాపు సత్రం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవం

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డా. కొండ దేవయ్య పటేల్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, స్వయం పాలన దినోత్సవంగా జరుపుకుంటున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వేములవాడలోని మున్నూరు కాపు సత్ర సంఘ భవనం వద్ద అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వందనం సమర్పించారు ఈ సందర్భంగా డా. కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, భారతదేశం ఒక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన ఈ భారతీయులందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, పౌరులందరినీ ఒకే వ్యవస్థలో నడిపించడానికి మహనీయులు రూపొందించిన రాజ్యాంగం మనకు రక్షణ కవచమని కొనియాడారు. మాతృభూమి కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వేములవాడ నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి పొలాస నరేందర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఫలాలు, స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల వారికి సమానంగా అందాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల మల్లేశం, కూరగాయల కొమురయ్య, మాజీ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు నామాల లక్ష్మి రాజం, రామతీర్థపు రాజు, గోలి మహేష్ పాల్గొన్నారు. అలాగే వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య, రూరల్ సంఘం అధ్యక్షులు సారా శ్రీనివాస్ పటేల్, బీసీ నాయకులు ఉయ్యాల భూమయ్య, కుంభం రవీందర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు మరియు పలువురు సంఘ సభ్యులు, ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారందరికీ కొండ దేవయ్య పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ విక్టర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల శకటాలను తిలకించిన అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి , వివిధ శాఖల లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవోలు పార్థ నరసింహా రెడ్డి, వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.



# జిల్లా క్యాంప్ కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,జిల్లా క్యాంప్ కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మరియు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి భావాన్ని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు.





# గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**- సాంస్కృతిక సారధి కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థుల ఆటా పాటలతో మార్మోగిన కళాభారతి స్టేడియం**

**- ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్**

**-కార్యక్రమం అనంతరం జ్ఞాపికను అందజేసిన ముఖ్య అతిథులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం కళాభారతి లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభమై ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమ కళలను ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమొహాన్ లు హాజరై ప్రదర్శనలను తిలకించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, సారధి కళాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయం నందు వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో భారత జాతీయ పతాక అవిష్కరణ కార్యక్రమము నిర్వహించినారు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు కళాతపస్వి యెల్ల పోశెట్టి రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం బొద్దు రాములు ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్. శ్రావణపల్లి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వారాల దేవయ్య జిల్లా అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం మానువాడ లక్ష్మీనారాయణ అధ్యక్షులు వేములవాడ నృత్య కళానీ కేతన్ సేవా సంస్థ బిజెపి నాయకులు పిన్నింటి హనుమన్లు తదితరులు పాల్గొన్నారు.




# పద్మశాలి సేవసంస్థన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**సేవా సంస్థాన్ అధ్యక్షుడు గెంట్యాల రమేష్ ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఇచ్చట పద్మశాలి సేవ సంస్థన్ సేవా ఉపాధ్యక్షులు చిందం భగవాన్ క్యాషియర్ వేముల గంగాధర్ ప్రచార కార్యదర్శి చిలుక దేవదాస్ సేవ సంస్థ కార్యవర్గ సభ్యులు తదితరులు ఇచ్చట వ్యవస్థాపకులు మాజీ అధ్యక్షులు పద్మశాలి సంఘం నాయకులు భావన రుషి సంఘం అధ్యక్ష కార్యవర్గం పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మిక సంఘం కార్యాలయంవద్ద 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

77 వ స్వయం పరిపాలన గణతంత్ర దినోత్సవ మని,రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని భారత ప్రజలకు పండుగ దినం పర్వదినం శుభ దినమని పొలాస నరేందర్ గౌరవ అధ్యక్షులు మండల హమాలీ కార్మిక సంఘం మాట్లాడుతూ అన్నారు. 15 వ ఆగష్టు 1947 న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని,26 జనవరి 1948 భారత దేశానికి స్వయం పరిపాలన రోజని,రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని,ఈ రోజు రావడానికి ఎంతో మంది మహానుభావులు ప్రాణ త్యాగం చేశారని దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలను చేసి బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువవద్దని,వారి ఆదర్శాలను ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని స్వాతంత్ర్య ఫలాలు,రాజ్యాంగ ఫలాలు నిరుపేద అమాలి కార్మికులకు బడుగు బలహీన వర్గాల వారికి,అట్టడుగు వర్గాల వారికి సమానంగా అందాలని నరేందర్ ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో మండల హమాలీ సంఘం అధ్యక్షులు గజ్జెల శేఖర్, ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య,నాయకులు ముక్కెర స్వామి,పిట్టల లచ్చయ్య,పిట్టల బాలయ్య,బైరి దుర్గయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పట్టణ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ**

**- పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ పట్టణ కార్యాలయంలో జెండా ఎగరవేసిన ప్రతాప రామకృష్ణ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బీజేపీ కార్యలయం లోఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బిల్లా కృష్ణ సంటి మహేష్ సంటి అంజిబాబు వాస మల్లేశం యాదవ్ గులేబషా రాధిక సగ్గు రాహుల్ నామాల శేఖర్ వెంకటస్వామి సత్యం పిన్నింటి హనుమాన్లు వావిలాల నరసయ్య చిక్కుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం పిన్నింటి హన్మాండ్లు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం బద్ది పోచమ్మ వీధి వేములవాడ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినాయి ఇట్టి కార్యక్రమానికి వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు యెల్ల పోశెట్టి హరీష్ తిరుపతి రెడ్డి గంప రాజు చాడ రాజేష్ గంప పవన్ వ్యాపార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ 1947 భారతదేశ స్వాతంత్రాన్ని పొందినప్పటికీ భారతీయులు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రాన్ని పొందింది 1950 జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడని అటువంటి గణతంత్ర దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కొవ్వూరులో తాటాకు ఇల్లు దగ్ధం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరులో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమైంది. కొవ్వూరు 4 వ వార్డు బిసి హాస్టల్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో యాగంటి లక్ష్మీ కి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో కొవ్వూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఫైర్ ఆఫీసర్ వేణు మాట్లాడుతూ విద్యుత్ షార్క్ సర్క్యూట్ వల్ల ప్రమాదం సంభవించిందని అన్నారు. సుమారుగా 1లక్ష 90 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్టు తెలిపారు.



# ఉత్తమ సేవా పురస్కరాలు అందుకున్న ఉపాధ్యాయులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తూర్పు గోదావరి జిల్లా కేంద్రం రాజమండ్రి ప్రభుత్వ అర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ లో సోమవారం జరిగిన 77 వ రిపబ్లిక్ వేడుకలలో కొవ్వూరు మండలం ఐ. పంగిడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగిన శ్రీ రామారావు సోషల్ స్కూల్ అసిస్టెంట్ షేక్ రషీదా ఇద్దరికి బెస్ట్ సర్వీసెస్ అవార్డ్స్ ప్రదానం కార్యక్రమం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చేతుల మీదగా అవార్డు తీసుకున్నారు ఈ కార్యక్రమం లో ఐ. పంగిడి హైస్కూల్ విద్యార్థులు భరత నాట్యం, దేశభక్తి గేయాలతో పాటు స్కాట్స్ అండ్ గైడ్స్ పరేడ్ లో కూడా పాల్గొనరు తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తో పాటు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మేఘ స్వరూప్ ప్రశంస లు అందుకున్నారు... అన్నీ విభాగాలలో పంగిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలు చాటి చెప్పారు.




# ప్రజల యొక్క స్వేచ్ఛ స్వాతంత్రమే గణతంత్ర దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా ఏర్పడిన రోజే గణతంత్ర దినోత్సవం అని మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ వి.వి.అనీష్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కరస్పాండెంట్ అనీష్ జెండా ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనీష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని దాని ద్వారా దేశంలో ప్రజలు స్వేచ్ఛ, స్వతంత్ర కలిగి ఉండాలనే భావంతో రాజ్యాంగాన్ని రూపొందించి అమలుపరచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పిల్లలు చేపట్టిన దేశ నాయకుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి పాటలకు విద్యార్థినీ విద్యార్థులు నృత్యం చేశారు. అనేకమంది విద్యార్థులు గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రజానాయకుడిగా ఎదిగిన నాయకుడు జవహర్ - మంద కృష్ణ మాదిగ







కొవ్వూరు : ప్రజల అండదండలతో కులమతాలకు అతీతంగా గొప్ప ప్రజానాయకుడిగా ఎదిగిన వ్యక్తి కేఎస్ జవహర్ అని ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్ 60వ పుట్టినరోజును పురస్కరించుకుని కొవ్వూరు ఆయన క్యాంప్ కార్యాలయం వద్ద అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంద కృష్ణ మాట్లాడుతూ రాజకీయంగా కొన్ని కుట్రలు, కుతంత్రాలతో అవకాశాలు రాకుండా చేసినా ప్రజానాయకుడిగా నిరూపించుకుని , ఇప్పుడు ఉన్నత స్థితిని చేరుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీషులతో ఇవాళ ఎస్సీ చైర్మన్ పదవిని అధిరోహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, మద్దిపాటి వెంకటరాజు, వేగుల జోగేశ్వర రావు, సిర్రి బాలరాజు, ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన్నరాయుడు, ఆర్డీవో రాణిసుస్మిత, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, బిజెపి రాష్ట్ర నాయకులు పరిమి రాధా, మాజీ ఎమ్మెల్యే లు మొడియం శ్రీనివాస్, గంటా మురళి, టీవీ రామారావు, నాయకులు పరిమి హరిచరణ్, వేగి చిన్నా, బూరుగుపల్లి వీర్రాఘవులు, పసలపూడి బోస్ తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, అధికారులు, అభిమానులు పాల్గొని జవహర్ కు అభినందనలు తెలియజేశారు. మెగా వైద్య శిబిరం...జవహర్ జన్మదినం సందర్భంగా ఆయన క్యాంప్ కార్యాలయం వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్ర వరం కిమ్స్ బొల్లినేని, గీత ముళ్ళపూడి డెంటల్, జాబిల్లి, నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణన్ కంటి ఆసుపత్రుల ఆధ్వర్యం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 1200 మందికి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు.

# భారతీయ సేవా రత్న అవార్డుతో సత్కరించబడిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**



వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ వలికి ప్రతిష్టాత్మకమైన భారతీయ సేవా రత్న అవార్డు లభించింది. రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్ నగరంలోని రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్లో నిర్వహించిన అవార్డు వేడుకల్లో యోగదానం సహారా సమితి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు.ఈ వేడుకలకు డాక్టర్ షేక్ మహబూబ్ వలిని ముఖ్య అతిథిగా ఆహ్వానించగా, సమాజ సేవా రంగంలో ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. ప్రస్తుతం డాక్టర్ షేక్ మహబూబ్ వలి యోగదానం సహారా సమితి ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ అవార్డు ఆయనకు లభించిన 111వ అవార్డు కావడం విశేషం.సమాజ హితం కోసం నిరంతరం చేస్తున్న సేవలను గుర్తించిన యోగదానం సహారా సమితి ఆఫ్ ఇండియా ఈ భారతీయ సేవా రత్న అవార్డును బహుకరించింది. ఈ అవార్డును రాజస్థాన్ మాజీ జడ్జి మరియు సిక్కిం మాజీ చీఫ్ జస్టిస్ నరేంద్ర కుమార్ జైన్, డీఐజీ అనిల్ కుమార్ జైన్, మాజీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ రమేష్ చంద్ర త్రిపాఠి, సర్కిల్ ఇన్స్పెక్టర్ హరేంద్ర సింగ్లు డాక్టర్ షేక్ మహబూబ్ వలి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన యోగదానం సహారా సమితి ఆఫ్ ఇండియా వారికి కృతజ్ఞతలు తెలిపారు.




# రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

కొవ్వూరు దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరావు సహకారంతో 2 బ్లడ్ పెకెట్స్ సోమవారం రాజమండ్రి పట్టణం లోని జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ బ్యాంక్ నుండి తీసుకునివెళ్లి తాళ్ళపూడి మండలం లోని మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటి హాస్పిటల్ వైద్యం చేయించుకుంటున్న పట్టీసీమ గ్రామానికి చెందిన దివ్యంగుడైనా బుల్లిరాజు కి అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ప్రత్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. బ్లడ్ అవసరమైనటువంటి వారు తమ సంస్థను 9391089381 సంప్రదించినట్లయితే వారికి బ్లడ్ అరేంజ్ చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి మనిషికి స్వేచ్ఛ స్వాతంత్రాన్ని కల్పిస్తూ, రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఎన్ని మతాలు ఉన్నా మనమందరం భారతీయులమని భారతీయుడుగా పుట్టడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కాపురం జిల్లా కేంద్రంలో తొలిసారి ఘనంగా ప్రారంభమైన గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నీలగిరి వార్తమార్కాపురం జిల్లా**

మార్కాపురం జిల్లా కేంద్రంగా తొలిసారిగా నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం మార్కాపురం పట్టణంలోని పెరేడ్ మైదానంలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ చారిత్రక వేడుకలను విజయవంతం చేయాలనే లక్ష్యంతో విద్యార్థులు, యువత, అభిమానులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉదయం 8 గంటలకే వందలాదిగా పెరేడ్ మైదానానికి చేరుకొని దేశభక్తి వాతావరణాన్ని సృష్టించారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడ ుకలను అధికారికంగా ప్రారంభిం చారు. అనంతరం పోలీసు బృందాలు, హోం గార్డులు, విద్యార్థులు నిర్వహించిన కవాతులకు గౌరవ వందనం స్వీకరించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి,జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. అదేవిధంగా డీ.ఎస్పీ.నాగరాజు , ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు హాజరై వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు.తొలి గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 255 మంది ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, డీఎస్పీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అవార్డులను ప్రదానం చేయనున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడికి కీలక బాధ్యత ఉందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి అంకిత భావంతో పనిచేసే ఉద్యో గులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా సాగేందుకు పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్య లో ప్రజలు పాల్గొని మార్కాపురం జిల్లా కేంద్రంగా తొలిసారి నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.

## శివరాంపురం ఎమ్.పి.పి. పాఠశాలలో దేశభక్తి వాతావరణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త: మార్కాపురం జిల్లా**

మార్కాపురం మండలం శివరాంపురం గ్రామంలో ఉన్న ఎమ్.పి.పి. పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎమ్. పద్మాబాయి ఆధ్వర్యంలో దేశభక్తి వాతావరణంలో జరిగింది. వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహ భరితంగా మార్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎమ్. పద్మాబాయి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు క్రమశిక్షణతో మెలగాలని, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను సద్వినియోగం చేసుకొని స్వేచ్ఛాయుత జీవనం గడపాలని సూచించారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారత్ సర్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన ఈ చారిత్రక రోజును ప్రతి ఒక్కరు గర్వంగా స్మరించుకోవాలని ఆమె అన్నారు. ఈ రోజు దేశానికి పూర్తి స్వయం ప్రతిపత్తి లభించిన రోజుగా చరిత్రలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. నాథ గురుబ్రహ్మం, ఎస్.ఎమ్.సి. చైర్మన్ చిన్న ఆవులయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మీ శైలజతో పాటు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, బాధ్యత భావాన్ని పెంపొందించేలా జరిగా యని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## రావూరుపాడు లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం రావూరుపాడు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు రిపబ్లిక్ డే గురించి మాట్లాడారుఈ కార్యక్రమం లో కార్యదర్శి లుకామేశ్వరి, హసీనా బేగం, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ రేకపల్లి మంగమణి, ఎంపిటిసి వీర హరిబాబు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ మాజీ ఎంపీటీసీ రేకపల్లి ముత్యాలరావు, మండల టీడీపీ నాయకులు సిద్ధ దుర్గారావు, జనసేన నాయకులు నామన చిన్న బూరయ్య సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు వైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు ఎల్లారెడ్డి పట్టణంలో అంబరాన్నంటాయి. స్థానిక ముదిరాజ్ సంఘం కార్యాలయం వేదికగా నిర్వహించిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముక్కోణపు జెండా ఆవిష్కరణముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు సిద్ధి శ్రీధర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఓర విట్టల్ గుప్తా ముఖ్య అతిథులుగా విచ్చేసి ముక్కోణపు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఎగురవేసిన అనంతరం సంఘ సభ్యులంతా జాతీయ గీతాన్ని ఆలపిస్తూ మువ్వన్నెల జెండాకు ఘనంగా వందనం సమర్పించారు. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలిఈ సందర్భంగా సిద్ధి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ.. "భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలే మనకు రక్షాకవచాలని, దేశాభివృద్ధిలో ఆర్యవైశ్య బిడ్డలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. సమాజ సేవా కార్యక్రమాల్లో సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని వారు పేర్కొన్నారు. సంఘం పెద్దలు, యువకులు మరియు సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



## సొగనూరు గ్రామం లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు నీలిగిరి వార్తలు జనవరి 26**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని సోగనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎంపీపీ ఎస్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో లిహెచ్ఎం నాగభూషణం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిడిపి గ్రామ అధ్యక్షులు కోటేకల్ జగదీష్ మరియు సోగునూరు విద్యా కమిటీ చైర్మన్ ఎస్. తిమ్మన్న హాజరై జెండా ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం ఒక జాతీయ వేడుక కాదు ఇది మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దిన రోజుకు నివాళి. మనల్ని నిర్వహించే ఆదర్శాలను గౌరవించడానికి 75 సంవత్సరాల క్రితం జనవరి 26న మన వ్యవస్థాపక పత్రం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది దాదాపు మూడు సంవత్సరాల చర్చల తర్వాత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26 రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని వారు కొనియాడారు. ఈ వేడుకల్లో టీచర్ రామకృష్ణ , ఓబ్లేస్, లక్ష్మి మేడం టిడిపి నాయకులు ఈసీ రంగన్న , ఎస్ మనోహర్ , కాలనీవాసులు , భాస్కర్, దుబ్బన్న , ఎస్ ఆనందు , కమలాకర్, నరసింహులు, యశ్వంత్, సుధాకరు మత్తయ్య, విన్సెంట్ , తదితరులు పాల్గొన్నారు.





## మార్కాపురం డివిజన్ ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురం డివిజన్ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం డివిజన్‌కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ రావూఫ్ షేక్, ఐఎఫ్ఎస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రానున్న గణతంత్ర దినోత్సవాలను మరింత అర్థవంతంగా జరుపుకోవాలంటే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పిచ్చిరెడ్డి, ఏఓ ఖాజా మొహిద్దీన్‌తో పాటు ఫారెస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా సాగాయని, ఈ సందర్భంగా ఉద్యోగుల్లో దేశభక్తి భావనతో పాటు సేవాభావం మరింత పెరిగిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కేరళ మోడల్ స్కూల్స్‌లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - రాజ్యాంగ స్ఫూర్తిని చాటిన విద్యార్థులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ, వేములవాడ పట్టణంలోని సాయి నగర్ మరియు ఉప్పుగడ్డ వీధిలో గల కేరళ మోడల్ స్కూల్స్‌లో సోమవారం నాడు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణం దేశభక్తి పూరిత నినాదాలతో, మువ్వన్నెల జెండా రెపరెపలతో కళకళలాడింది. ఉదయాన్నే ప్రారంభమైన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మనోజ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ సతీ మనోజ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, భారత మాతకు వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు అలరించగా, దేశభక్తి గీతాలు మరియు జానపద నృత్యాలు చూసేవారిలో స్ఫూర్తిని నింపాయి. నాటికల ద్వారా స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను మరియు రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు కళ్లకు కట్టారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రసంగించారు. ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలని, రాజ్యాంగ విలువలను కాపాడాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు విద్యార్థుల ఉత్సాహం మధ్య ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొంది.





## ఘనంగా గణతంత్ర దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని పెద్దేవం ఉపసర్పంచి తోట రామకృష్ణ అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పెద్దేవం పంచాయతీ కార్యాలయం వద్ద మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ 1947 భారతదేశ స్వాతంత్రాన్ని పొందినప్పటికీ భారతీయులు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రాన్ని పొందింది 1950 జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడని అటువంటి గణతంత్ర దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి వార్డ్ మెంబర్ కంకిపాటి రవి తిరుగుపల్లి గోపి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేవరాజుగట్టు సర్పంచ్‌కు జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డు

**నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్టు లక్ష్మి శ్రీనివాస రెడ్డికి మార్కాపురం జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డు లభించింది. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలులో చూపిన విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రకటించారు. మార్కాపురంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురం జిల్లా సంయుక్త కలెక్టర్ మెట్టు లక్ష్మి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పంచాయతీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.





## సొగనూరు గ్రామం లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు నీలిగిరి వార్తలు జనవరి 26**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని సోగనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎంపీపీ ఎస్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో లిహెచ్ఎం నాగభూషణం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిడిపి గ్రామ అధ్యక్షులు కోటేకల్ జగదీష్ మరియు సోగునూరు విద్యా కమిటీ చైర్మన్ ఎస్. తిమ్మన్న హాజరై జెండా ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం ఒక జాతీయ వేడుక కాదు ఇది మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దిన రోజుకు నివాళి. మనల్ని నిర్వహించే ఆదర్శాలను గౌరవించడానికి 75 సంవత్సరాల క్రితం జనవరి 26న మన వ్యవస్థాపక పత్రం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది దాదాపు మూడు సంవత్సరాల చర్చల తర్వాత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26 రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని వారు కొనియాడారు. ఈ వేడుకల్లో టీచర్ రామకృష్ణ , ఓబ్లేస్, లక్ష్మి మేడం టిడిపి నాయకులు ఈసీ రంగన్న , ఎస్ మనోహర్ , కాలనీవాసులు , భాస్కర్, దుబ్బన్న , ఎస్ ఆనందు , కమలాకర్, నరసింహులు, యశ్వంత్, సుధాకరు మత్తయ్య, విన్సెంట్ , తదితరులు పాల్గొన్నారు.





